ధరణి సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

రెవెన్యూ అధికారులందరూ సమిష్టిగా ధరణి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం మహబూబ్ నగర్ రూరల్ తహశీల్దార్ కార్యాలయం ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయం లో రికార్డు లు పరిశీలించి, ధరణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్షించారు. ధరణి దరఖాస్తులు పరిష్కారం పై సమీక్షించి తహశీల్దార్ కు సూచనలు చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

శనివారం | జూన్ 15, 2024 | www.navatelangana.com

క్రీడలకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే యెన్నం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



తెలంగాణ రాష్ట్రం లో క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జులై 3-6 వరకు జిల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న "యూనిక్స్ సన్ రైస్ 10 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాట్మాన్టన్ చాంపియన్ షిప్ 2024" కరపత్రాన్ని శుక్రవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాను క్రీడల్లో ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. అన్నివిధాలా క్రీడలకు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.మన జిల్లాలో జరిగే టోర్నమెంట్లో క్రీడాకారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్ శ్యాంసుందర్, రవికుమార్, ఎల్.రాజశేఖర్, ఎల్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత చేగువేరా



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దివిటిపల్లి డబల్ బెడ్ రూముల కాలనీలో చేగువేరా 96వ జయంతి కార్యక్రమాన్ని కాలనీవాసులు ఘనంగా చేగువేరా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడి యాల మోహన్ లు మాట్లాడుతూ చేగువేరా ప్రపంచంలో మోటార్ సైకిల్ యాత్ర నిర్వహించి. పెట్టుబడి దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సోషలిస్టు వ్యవస్థను తీసుకురావడానికి యాత్ర నిర్వహించారని తెలిపారు.స్వయంగా డాక్టరు,జర్నలిస్టుగా, విమర్శకుడిగా,కవిగా,కమాండర్,పరిపాలన దక్షుడిగా అనేక పాత్రలు పోషించారని తెలిపారు.పెట్టుబడిదారు వ్యవస్థకు ప్రత్యామ్నాయం సోషలిజమేననీ, దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాద విధానంపై దండయాత్ర చేశాడని ,ఆయన పోరాటానికి పాలకవర్గాలు బేధిరాయని ఆయనను చంపడానికి అనేకసార్లు అమెరికా, బ్రిటన్ సామ్రాజ్యవాదం చేయని కుట్రలు లేవన్నారు.ప్రజల మద్దతుతో సాయుధ పోరాటం చేసిన గొప్ప పోరాట వీరుడని, ప్రపంచ విప్లవకారుడని అర్జెంటీనాలో పుట్టి క్యూబా వియత్నాం పోరాటాలకు నాయకత్వం వహించి సోషలిజాన్ని సాధించిన గొప్ప నాయకుడు అన్నారు.దోపిడి వ్యవస్థను కూల్చ డానికి సాయుధ పోరాటం నడిపిన మహావీరుడన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాజ్‌కుమార్,కేవీపీఎస్ నాయకులు విష్ణువర్ధన్ ,కొత్తగొల్ల రామాంజనేయులు, వివేకానందయూత్ అసోసియేషన్ నాయకులు సంజయ్, శశికుమార్, శ్రీనివాసులు,నిజాంపాషా, భానుప్రసాద్, శ్రీనివాసులు తదితరులు

వింత తెల్లపొట్టేలు

- 14 నెలలకే 65 కేజీల బరువు
- బక్రీద్ పండగకు అమ్మకానికి వచ్చిన గొర్రె పొట్టేలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మంచుకొండల్లో ఉండే శీతల జంతువు కాదు. అట్లాగని అల్బమ్‌లో పెట్టిన కార్టూన్ బొమ్మకాదు. మనకు నిత్యం కన్పించే నల్లటి గొర్రెలు, పోట్టేలు కనిపిస్తాయి. బక్రీద్ పండగ సందర్భంగా ఓ ముస్లీం మహమ్మద్ సలీం ఈ పోట్టేలును అమ్మకానికి తీసుకొచ్చారు. కాశ్మీర్ రాష్ట్రం పటాన్‌కోట్ నుంచి ఆన్‌లైన్‌లో చిన్న పిల్లను తెప్పిం చారు. ఇంతింతే వటుడింతై అన్నట్లుగా అది ఇప్పుడు 65 కేజీలు అయ్యింది. మూడు పీట్ల ఎత్తు, ఐదు పీట్ల పొడువు ఉంది. దీనిని విలాయత్ రకానికి చెందిన పొట్టేలు అంటారు. దీనికి ఆహారంగా మక్క, శనగ, పిండితో పాటు మనం తినే ఆహారం సైతం ఇస్తారట. ప్రతి నెల పశువుల డాక్టర్ చేత ఆరోగ్య పరీక్షలు సైతం చేయిస్తామని చెబుతున్నారు. దీనిని ఇలాగే ఉంచితే 150 కేజీల వరకు పెరుగుతుందని చెబుతున్నారు. ఇతరులపై దాడి చేస్తుందన్న కారణం చేత దీన్ని తొందరగా అమ్ముతున్నామని చెబుతున్నారు ఆయన. దీన్ని చూడటానికి జనసమూహం రావడం విశేషం.ఇప్పుడు దీని ఖరీదు రూ. 55 వేలు పలుకుతుండటం విశేషం.

జాతీయ స్థాయిలో సత్తా చాటాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

చెస్ లో జాతీయ స్థాయిలో సత్తా చాటాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం చెగువేరా 96 వ జయంతిని పురస్కరించుకొని వికేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహి ంచారు. బహుమతులను, ప్రశంసాపత్రాలను అందించి విజేతలను అభినం దించారు. ఈ కార్యక్రమంలో వీ కేర్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు ఉపాధ్యక్షులు రవికిరణ్, గోపాలకృష్ణ, పసులరాజు ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ కార్యనిర్వాహక కార్యదర్శులు బుర్రసురేష్, ప్రసాద్, రామకృష్ణ, సుమన్, విజయ్ ,దినేష్, మిట్ట యాదయ్య , చందు యాదవ్ సురేష్ రెడ్డి వెంకట రాములు చెస్ మాస్టర్ ఆనంద్, రాణిఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హన్వాడ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో భావన నిర్మాణ కార్మికుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్నలు హాజరై మాట్లాడారు భావన నిర్మాణ కార్మికులకు ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన సమగ్ర చట్టం వెల్ఫేర్ బోర్డు దానిలోని సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికుల యొక్క వేలాది కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రసూతి, ప్రమాద బీమా తదితర వాటిని పరిష్కరించకుండా బీసీలలో పెండింగ్ ఉంచారన్నారు. జిల్లాలో భవన నిర్మాణ కార్మికులకు ఇసుక అందుబాటులో లేదని నిర్మాణ సామాగ్రి రేట్లు విపరీతంగా పెరిగాయని అన్నారు.కార్యక్రమంలో వెంకటయ్య, నర్సింలు బుడ్డన్న, బాలకృష్ణయ్య ,కృష్ణయ్య,అంజయ్య పాల్గొన్నారు.



గుండె చెరువు



- నల్లమల రుసూల్ చెరువుపై నిర్లక్ష్యం
- తూము లీకేజీ వల్ల ఇతర చెరువులకూ చేరని నీరు
- చెట్టు కోసం పనులను అడ్డుకుంటున్న అటవీ అధికారులు
- రూపం మారుతున్న కాకతీయుల నాటి చెరువులు
- ఆరేండ్లయినా పైసా ఖర్చు చేయని పాలకులు
- మరమ్మతుకు నోచుకోని తూములు, అలుగులు, షట్టర్లు
- కట్టలపై పెరిగిన కంప చెట్లు

కాకతీయులు నిర్మించిన గొలుసు కట్టు చెరువులు రూపం కోల్పోతున్నాయి.. ఆయకట్టుకు ప్రధాన ఆదరువుగా ఉన్న చెరువులు నేడు మరమ్మతులకు నోచుకోక.. నీటి నిల్వ సామర్థ్యం కోల్పోతున్నాయి. మిషన్ కాకతీయ పేరుతో గత ప్రభుత్వం కొంత హడావుడి చేసినా.. ఆ తర్వాత పట్టించుకొనేవారు కరువయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆరేండ్లుగా చెరువుల పునరుద్ధరణకు పైపా ఖర్చు చేయలేదు. దాంతో ఆయకట్టు సాగు విస్తీర్ణంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 6491 చెరువులున్నాయి. ఆయకట్టు 6,72,100 ఎకరాల లోబడి ఉంది. 5,819 కుంటలున్నాయి. అవన్నీ పూడిక, కంప చెట్లు, తూముల ధ్వంసంతో వరదలోస్తే నీరు నిల్వకుండా వృథాగా పోతోంది. జిల్లాలో నాలుగు దశలుగా మిషన్ కాకతీయలో భాగంగా 2018 వరకు చెరువుల మరమ్మతు కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఖర్చు చేశారు. బల్మూరు మండలం కొండనాగుల గ్రామానికి 20 కిలోమీటర్ల దూరంలో దట్టమైన నల్లమల అడవిలో రుసూల్ చెరువు ఉంది. ఈ చెరువు ఒకసారి నిండితే రెండు పంటలు పండుతాయి. 0.50 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం మాత్రమే ఉంది. కానీ, కొండల నుంచి నిత్యం నీరు పారుతూ సుమారు 3టీఎంసీల వరకు వరద వస్తుంది. రుసూల్ చెరువుతోపాటు ఇతర చెరువులకు ఈ నీరు చేరుతుంది. దాని వల్ల బల్మూరు, అచ్చంపేట, తెలకపల్లి పరిధిలో 3 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. కానీ రుసూల్ చెరువు తూము మరమ్మతుకు నోచుకోకపోవడం వల్ల నీరు వృథా అవుతోంది. తూము మరమ్మతు కోసం 2014లోనే మిషన్‌కాకతీయలో భాగంగా కోటి రూపాయలు కేటాయించారు. రుసూల్ చెరువు తూము దగ్గర ఒక చిన్న చెట్టు ఉంది. తూము రిపేరు చేస్తే.. ఆ చెట్టును నరికేస్తారనే సాకుతో అటవీ అధికారులు పనులను నిలిపేస్తున్నారు. దీంతో ఎనిమిదేండ్లుగా కొండనాగుల, లక్ష్మిపల్లి, వెంకటగిరి, రామగిరి, బిల్లకల్లు పరిధిలో ఉండే చెంచుల 535 ఎకరాలకు స్థిరీకరించిన ఆయకట్టుతో పాటు మరో 2500 ఎకరాలకు సాగునీరు అందడం లేదని రైతులు తెలిపారు. ఈ చెరువును మరమ్మతు చేస్తే దాని కింద ఎర్రగుంట, చింతల చెరువు, లింగసముద్రం, కొత్తచెరువు, సరళసాగర్ చెరువులు కూడా నిండుతాయి. రుసూల్ చెరువు తూము మరమ్మతు చెయకపోవడం వల్ల చెరువు నీరంతా సరళాసాగర్ మీదుగా డిండి కింది భాగాన కలిసి నల్లగొండ జిల్లాలోకి వెళ్తోంది.

చెరువుల నిండా కంప చెట్లు..

ఉమ్మడి జిల్లాలోని చెరువులు, కట్టలు మొత్తం కంపచెట్లతో నిండాయి. చెట్ల వేర్లగుండా చీమలు పోయి కట్టలు తెగే ప్రమాదం ఉంది. చెరువులు, కుంటలు పూడికతో నిండిపోయాయి. భారీ వర్షాలు వస్తే కట్టలు తెగేపోయే ప్రమాదముంది. తూములకు షట్టర్లు లేవు. కొందరు ఇనుపరాడ్లు ఎత్తుకెళ్లారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ చోద్యం చూస్తుండటంతో చెరువుల నిర్వహణ ఆటకెక్కింది. ఎప్‌డీఆర్, నాన్‌ప్లాన్‌తో పాటు ఉపాధి నిధులు సైతం కేటాయించడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో 1469, నాగర్‌కర్నూల్‌లో 2006, వనపర్తిలో 1272, నారాయణ పేట1141, జోగులాంబ గద్వాల జిల్లాలో 603 చెరువులు ఉన్నాయి. ఇందులో ఒక్కోటి వంద ఎకరాలకు పైగా సాగు నీరు అందించే చెరవులు 672 ఉన్నాయి. మొత్తం చెరువల ద్వారా సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది.

రుసూల్ చెరువు నింపి ఆయకట్టుకు సహకరించండి

కొండల మధ్య నుంచి ఆరు నెలల పాటు జాలు వస్తోంది. జీవ నదిలా జాలు వారే రుసూల్ చెరువు తూము రిపేరు చేయండి. మాబతుకులు బాగు పడతాయి. ప్రాజెక్టుల పేరుతో లక్షల చెట్లను నరుకు తున్న కాంట్రాక్టర్లు, అధికారులు ఒక చెట్టు కోసం తూమును రిపేరు చేయకపోవడం సరికాదు.

వెంకటయ్య, బిల్లకల్లు, రైతు బల్మూరు మండలం

తూము రిపేరుకోసం డబ్బులు ఉన్నాయి.

రుసూల్ చెరువు తూము రిపేరు కోసం గతంలో రూ.కోటి వచ్చాయి. వీటిలో రూ.20 లక్షలు రింగ్‌బాండ్ కోసం ఖర్చు చేశాం. ఇంకా 80లక్షలున్నాయి. ఫారెస్టు అధికారులు పనులు చేయొద్దంటున్నారు. పనులకు అనుమతులు వస్తే...కాంట్రాక్టరు సైతం సిద్ధంగా ఉన్నారు. అనుమతుల కోసం ఎదురు చూస్తున్నాం.

రమేష్ - ఏఈ,అచ్చంపేట,నాగర్‌కర్నూల్ జిల్లా

చెరువు నిండితే మాకు ఏ ప్రాజెక్టులు అవసరం లేదు

మాకు రుసూల్ చెరువు కింద నాలుగు ఎకరాల సాగు భూమి ఉంది. చెరువు ఆధారంగా మేము పంటలను సాగు చేస్తాం. తూము రిపేరు చేయకపోవడం వల్ల ఆరేండ్లుగా చెరువులో నీరు నిల్వ ఉండటం లేదు. వచ్చిన వరద మొత్తం తూముల నుంచి బయటకు పోతోంది. అటవీశాఖ అధికారుల పేరు చెప్పి పనులు చేయడం లేదు.

దందు తిరుపతయ్య,
లక్ష్మిపల్లి, బల్మూరు మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

నాటకీయ పరిణామాల మధ్య ముగిసిన జెడ్పీ సమావేశం

- సమావేశాన్ని బైకాట్ చేసిన బీఆర్ఎస్ జెడ్పీటీసీలు
- కాంగ్రెస్ తో డబ్బులు తీసుకుని టిఆర్ఎస్ కు ఓట్లు వేశారని జడ్పీ చైర్మన్ ఆరోపణ
- ఎమ్మెల్యే చొరవతో సన్మానానికి హాజరైన 3 బీఆర్ఎస్ జడ్పీటీసీ
- ఎలాంటి చర్చ లేకుండానే వాయిదా పడ్డ చివరి సర్వసభ్య జడ్పీ సమావేశం





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ 14 మంది సభ్యులు గల చివరి సర్వసభ్య సమావేశం నాటకీయ పరిణామాల మధ్య ప్రజా సమస్యల చర్చ లేకుండానే నిరవధికంగా వాయిదా పడింది. శుక్రవారం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఉదయం10:30 నిమిషాలకు సమావేశ మందిరంలో ప్రారంభమైంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 6 జడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి పార్టీ మారడాని వ్యక్తిగతంగా విమర్శలు చేస్తూ సమావేశం చేసి వెళ్లిపోయారు. గులాబీ జెండా కింద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పు కొని జిల్లాలో స్థానిక రాజకీయాలను చైర్‌పర్సన్ చెడ గొట్టిందని ఆరోపించారు. 11 గంటల 30 నిమి షాలకు జిల్లా పరిషత్ సీఈవో రామారావు కోరం లేనందున సమావేశాన్ని నిరవధిక వాయిదా వేస్తూ ప్రకటించారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చివరి సమావేశంలో అనేక సమస్యలపై చర్చించవలసి నిర్ణయం తీసు కోవాల్సి ఉన్న బీఆర్ఎస్‌నాపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ నన్ను ఎంతో బాధ కలిగించిందని ఆమె తెలిపారు.2019 శాసనసభ ఎన్నికలలో రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కే చంద్రశేఖరరావు మక్తల్ నారాయణపేట నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలను గెలిపించి నందుకు నన్ను పిలిచి గౌరవించి జడ్పీ చైర్మన్ చేశారని ఆమె గుర్తు చేశారు. గడిచిన ఐదు సంవత్స రాలలో ఈ జిల్లాకు చెందిన మంత్రి ఎమ్మెల్యేలు జడ్పీటీసీలు ఒక మహిళా జడ్పీ చైర్ పర్సన్ అని చూడకుండా ఎంతో అవమానపరిచిన ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేశానని ఆమె తెలి పారు. ఈ జెడ్పిటిసిలు గత నెలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నుంచి లక్షల రూపాయలు తీసుకొని టిఆర్ఎస్ పార్టీ ఓటేసిన వారు నాపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. మొన్న పార్లమెంట్ ఎన్నికలల్లో కూడా మాజీ శాసనసభ్యులు మంత్రులు జడ్పిటిసిలు ఎంపీపీలు సొంత పార్టీ కాకుండా టిఆర్ఎస్ పార్టీకి ఏమి డబ్బులు ఆశించకుండానే మీరు ఓట్లు వేశారా అని ఆమె ప్రశ్నించారు. నేను పార్టీ నా సొంత ప్రయోజనాల కోసం మారలేదని జిల్లా పరిషత్ ద్వారా స్థానిక ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మకంతో పార్టీ మారానని తెలిపారు. ఆ తర్వాత నన్ను ప్రత్యక్షంగా ఫోన్ టాప రింగులు నీవు ఉన్నావని డబ్బులు తీసుకున్నామని ఆరోపణలు చేయడం నాకెంతో బాధ కలిగిస్తుంది అన్నారు.ఒక్క వేలు నా వైపు చూపిస్తే టిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతిని వైపు 9, వేలు చూపిస్తున్నాయని ఆరోపించారు. నాపై కక్ష తోటి నన్ను దోషిని చేసేందుకు ఈ చివరి సమావేశాన్ని బైకాడు చేశారని ఆమె ఆరోపించారు. గడిచిన ఐదు సంవత్సరాల జడ్పీ పాలనలో అందరి సహకారంతో ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం మహబూబ్ నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాల్లోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి వెళ్లిపోయిన టిఆర్ఎస్ జడ్పిటిసి లతో వ్యక్తిగతంగా ఫోన్ ద్వారా మాట్లాడి రాజకీయాలు వద్దు అందరూ గత ఐదు సంవత్సరాలుగా పనిచే కలిసి పని చేసినందుకు చివరి సమావేశంలో కలిసి గ్రూప్ ఫోటో దిగి సన్మానాలు పొందాల్సిందిగా కోరారు. ఆయన ఆయన మాటను గౌరవించిన మహబూబ్ నగర్ హన్వాడ భూత్పూర్ జడ్పిటిసిలు తిరిగి హాల్లోకి వచ్చారు. అనంతరం జడ్పీటీసీలను, ఎంపీపీ లను జడ్పీ సీఈవో సెలవులతో సన్మానించి ఎమ్మెల్యేలతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమ కారుడు అని చెప్పుకుని కే చంద్రశేఖర రావు శాసనసభలపై చట్టంపై ఏమాత్రం నమ్మకం లేదని ఆరోపించారు. ఇక్కడ ఈ సమావేశానికి జడ్పిటిసిలు రావాలని ఉన్న హైదరాబాదు నుండి వారిని భయపెట్టించి సమావేశానికి రాకుండా అడ్డు కున్నారని ఆరోపించారు. ఇప్పుడైనా గతంలోనైనా కే చంద్రశేఖర రావు ఎప్పుడు చట్టసభలకు వచ్చి ప్రజా సమస్యలను వాస్తవంగా చర్చించడానికి ముందుకు రాలేదని గుర్తు చేశారు. గత ఉద్యమ కాలంలో పార్లమెంట్లో తెలంగాణపై చర్చ జరుగుతున్నప్పుడు ఆ సమావేశానికి పోలేదని ఆరోపించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పీ సమావేశాలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి జడ్పీటీసీలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రపంచ రక్త దాతల దినోత్సవం - 2004 ను పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో పాత పాలమూరు వార్డు నంబర్ 23, కమ్యూనిటీ హాల్‌లో స్వచ్ఛంధంగా రక్త దాన శిబిరంను జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు స్వచ్ఛంద రక్తదానం పై అవగాహన కల్పిస్తు యువత స్వచ్ఛందంగా రక్తదానంకు ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రక్త దాతలను కలెక్టర్ అభినందించారు.యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ ఆధ్వర్యం లో యువత పెద్ద ఎత్తున రక్త దాన శిబిరం పాల్గొని రక్త దానం చేశారు. కార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ,ప్రభుత్వ ఆస్పత్రి సూపరిం టెండెంట్ డా.జీవన్, ప్రోగ్రాం ఆఫీసర్. భాస్కర్ నాయక్, డా. జరీనా, పాథా లాజి డిపార్ట్మెంట్ హెడ్ నావల్ కిషోర్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రయివేటు పాఠశాలలు,, వైద్యశాలలు ?

- ప్రైవేట్ పాఠశాలలపై ప్రయివేట్ ఆస్పత్రులపై కఠిన తీసుకోవాలి
- రోగులు డిమాండ్

నవతెలంగాణ-బాలానగర్

పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రయివేటు పాఠశాలలో.. ప్రైవేట్ వైద్యశాలలు విద్యనాభ్యసించడానికి ప్రైవేటు పాఠశాలలకు వెళితే నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం స్కూల్ యూనిఫారం పుస్తకాలన్ని తామే ఇస్తామని పేరెంట్స్ వద్ద ఫీజులు దండిగా తిసుకుంటున్నారు.ఇదేమిటని ప్రశ్నిస్తే అది అంతేగాని యజమాన్యం పేరెంట్స్ వద్ద దండిగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది.మూత్రశాలలు ఆటస్థలం లేకపోయినప్పటికీ వారి ఇష్టానుసారముగా ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ప్రయివేట్ ఆస్పత్రులలో రూపంతో గోలి మందులతో రోగులను ముక్కు పిండి టెస్టుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలలపై ప్రయివేట్ ఆస్పత్రులపై కఠిన వైఖరి తీసుకోవాలని రోగులు తెలిపారు.



15న మహాధర్నా

నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జూన్ 15న ఇందిరాపార్కు దగ్గర తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ జనసభ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూలు జిల్లాలో ఉమ్మడి మహబూనగర్ జిల్లా జనసభ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన మీటింగ్ లో వివిధ బీసీ కుల, సంఘాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం .కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.



అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోకుండా కులగణనకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కులగణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్‌గా తీసుకొని, విధివిధానాల కోసం నిపుణుల కూడిన కమిటీ వేయాలని ప్రభుత్వానికి సూచించారు.మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచకుండా ఆఘమేఘాల మీద ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట..రేవంత్ రెడ్డి ద్వంద వైఖరికి నిదర్శనమని అన్నారు. బీసీ కమిషన్ ను అడ్డం పెట్టుకొని న్యాయపరమైన చిక్కుల్లోకి నెట్టి, బీసీల గొంతు కోసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.బీసీలను రాజకీయంగా అడ్డుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన నిర్వహించడం లేదని విమర్శిం చారు. బీసీ సంఘం నాయకులు కళ్ళ నిరంజన్ మాట్లాడుతూ ఏదో వంకతో ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు దాసరి శ్రీనివాస్ యాదవ్ కురుమూర్తి, అశోక్ యాదవ్, రజక సంఘం నాయకులు శ్రీను, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, బీసీ సంఘ నాయకులు కళ్ళ నిరంజన్ మల్లేష్ గౌడ్ కురుమూర్తి అశోక్ యాదవ్ రజక సంఘ నాయకులు కొత్ర శీను. దాసరి నిరంజన్ యాదవ్. వెంకటయ్యానాయకులు పాల్గొన్నారు

ఫిల్టర్ బెడ్ ను త్వరలోనే వాడుకలోకి తెస్తాం :ఎమ్మెల్యే

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ఫిల్టర్ బెడ్ ను వాడుకలోకి తెస్తామని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని గత కొన్ని రోజులుగా నిరుపయోగంగా ఉన్న తాగునీటి ఫిల్టర్ బెడ్ ను స్థానిక కాంగ్రెస్ నాయకుల వినతి మేరకు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పరిశీలించామన్నారు.పెబ్బేరు పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న పట్టణమని తెలిపారు.ప్రజల నిత్యావసర సమస్య అయినా తాగు నీటి ని అందించే ప్రధాన వనరు ఫిల్టర్ బెడ్ అని, ప్రస్తుతం నిరుపయోగంగా వున్న ఇట్టి ఫిల్టర్ బెడ్ ను తక్షణమే సంబంధిత అధికారులు ఎస్టిమేషన్ వేయించి నివేదిక ఇవ్వాలని కోరారు.త్వరలోనే వాడుకలోకి తెస్తామన్నారు.ఈ కార్యక్రమం లో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాములు యాదవ్,దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, రాములు,షకీల్, భాను ప్రకాష్ రెడ్డి,,సర్వేష్, మండలం నాయకులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రామన్ గౌడ్, వీరాస్వామి, నాయుడు, రాం రెడ్డి,రంగన్న యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ వనపర్తి : ధరణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి ఫిర్యాదుల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 4298 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహశీల్దార్లు తమ లాగిన్ లో ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. పరిశీలన పూర్తి అయిన వెంటనే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి ఫిజికల్ ఫారంలు ఆర్డీఓ కు పంపించాలని సూచించారు. రోజుకు మండలం నుండి కనీసం 10 దరఖాస్తులు పరిష్కారం చేసి ఆర్డీఓ లాగిన్‌కు పంపించాలన్నారు. ముఖ్యమంత్రి గ్రీవెన్స్ లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ఆర్డీవో లాగిన్ నుండి రోజుకు 100 దరఖాస్తులు పరిష్కరించి కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

- పరామర్శించిన ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

నవతెలంగాణ - పెబ్బేరు



మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వై శాఖపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగరాజు గత 2 రోజుల క్రితం మరణించగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబసభ్యులకులకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ కి నాగరాజుకు గల అభిమానం పై స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు.పార్టీ ఎళ్ళ వేళల తోడుగా ఉంటుందన్నారు. అదే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన రాముడు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అంబేద్కర్‌నగర్‌కు చెందిన బీసన్న పక్షవాతంతో బాధపడుతు న్నారు.త్వరగా కోలుకోవాలని ఐదు వేల నగదు అందించారు. పెబ్బేరు పురపా లక కేంద్రంలోని ఒకటో వార్డులో గతవారం మృతి చెందిన ఎద్దుల ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడె ంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్, రవి, కాంగ్రెస్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రాములు యాదవ్, యుగంధర్ రెడ్డి, రామన్ గౌడు, రంగన్న రామకృష్ణ,రంజాన్ శివ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాలు ఇవ్వాలి



వీపనగండ్ల: రైతులకు పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఐఓబీ బ్యాంక్ ముందు తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రుణ పరిమితి పెంచి రైతుల కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం జరిగిందన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితిని పెంచి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రెండు లక్షల రుణమాఫీని గత రైతుకు వర్తింపజేసే చెట్లు చేయాలని కోరారు. రుణాలు ఇవ్వని కారణంగా ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తీర్చుకొని ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అనంతరం ఐఓబీ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, వెంకటేశ్వర్లగౌడ్,రామన్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకటస్వామి, రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు

ప్రమాదవశాత్తు జింక మృతి

మదనాపురం: మండలంలోని గోవిందహళ్లి గ్రామ సమీపాన ఉన్న ప్రధాన రహదారిపై శుక్రవారంప్రమాదవ శాత్తుగా జింక మృతి చెందింది. అటవీ శాఖ సెక్షన్ అధికారి ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మదనపురం నుండి కొత్తకోటకు వెళ్లే ప్రధాన దారిలోని మైసమ్మ ఆలయాన్ని దాటిన తరువాత జింక మేత కోసమని రోడ్డు దాటుతూ ప్రమాదవ శాత్తుగా తల్లడిల్లుతూ చనిపోయిందన్నారు.వెంటనే జింకను జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ అధికారి కార్యాలయానికి తరలించి వెటర్నరీ అధికారుల సమక్షంలో పంచనామా చేపట్టినట్లు సూచించారు.

జిహెచ్ఎంలకు ఘన సన్మానం

నవతెలంగాణ- వనపర్తి



స్కూల్ అసిస్టెంట్ నుంచి జిహెచ్ఎంలుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను గురువారం రాత్రి టీఎస్ యూటీఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిహెచ్ఎం గా పదోన్నతి పొందిన బి.నరేందర్, బి. శ్రీనివాసులు, టి. హనుమంతు, శాంతన్నపి. శంకర్ గౌడ్ లను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డికృష్ణయ్య మాట్లాడుతూ పది సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వ స్పందించి పదోన్నతి,బదిలీలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు హమీద్ ,కే జ్యోతి,అరుణ, బి. వెంకటేష్ పి. శ్రీనివాస్ గౌడ్, ఎస్ చంద్రయ్య, లక్ష్మణ్ నాయక్ , జి.మురళి జి. కృష్ణయ్య భగవంతు,ఎం.వెంకటేష్, ఎం.కృష్ణయ్య, శ్రీరామ్,సూరయ్య, అయోధ్య రాముడు తదితరులు పాల్గొన్నారు

అమ్మ ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ

పెబ్బేరు :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశా లను మండలంలోని తోమాలపల్లి గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.పనుల నాణ్యత గూర్చి ఆరాతీశారు.అనంతరం సంబంధిత అధికారు లను,త్వరగా పనులు జరిగేలా చర్యలు చేపట్టాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మండలం నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ సాగర్, స్థానిక నాయకులు రంగన్న యాదవ్, రామన్ గౌడ్, మండ లం నాయకులు యుగేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి,మాజీ డైరెక్ట్ రాములు, భాను ప్రకాష్ రెడ్డి,,యువసేన నాయుకులు శివ నాయకులు పాల్గొన్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

పెబ్బేరు :పెబ్బేరు పురపాలక కేంద్రంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ప్రతి శుక్రవారం కూడా ఫ్రైడే డ్రై డే కార్యక్రమ మును నిర్వహించవలసిందిగా ఆదేశించారు. ఆయన ఆదేశములననుసరించి శుక్రవారం 8వ వార్డులో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో అప్షన్ సభ్యులు ముస్తాక్ వార్డ్ ఆఫీసర్ సునీత, బిల్ కలెక్టర్ శ్రీ రాములు ఖాజా ఆర్బాబ్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ పై శిక్షణ.,

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణములో శుక్రవారం మధ్యాహ్నం వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈనెల 20న జరుగు నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు టాబ్లెట్ వేయుట గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిప్పడం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శరత్,మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యువ మహిళలకు ఉచిత డ్రోన్ పైలెట్ శిక్షణ కోసం దరఖాస్తు స్వీకరణ

నవతెలంగాణ- వీపనగండ్ల

యువ మహిళలకు ఉచిత డ్రోన్ పైలెట్ శిక్షణ కోసం దరఖాస్తు లు స్వీకరించడం జరుగుతుందని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మ తేజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తార ఏవియు ఏవి ప్రవేట్ లిమిటెడ్ వారి సహకారంతో హైదరాబాదులో ఉచిత శిక్షణ ఇచ్చారు.నేటి నుంచి 15 ,16 తేదీల్లో రెండు రోజుల్లో డిగ్రీ, మరియు మెడికల్ ఫిట్నెస్, సర్టిఫికెట్లతో వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని యువ మహిళలకు విజ్ఞప్తి చేశారు.

ప్లాంటేషన్ కోసం పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి



తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సంబంధించి జూన్ నెలాఖరులోగా ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) తీసే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సీలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ హరితహారంలో భాగంగా జూన్ నెలాఖరుకు ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జులై నెల చివరి నాటికి ప్లాంటేషన్ పూర్తి కావాలని సూచించారు. కేంద్ర గ్రామీనాభివృద్ధి శాఖ నుంచి పరిశీలకులు రానున్న నేపథ్యంలో గుడ్ గవర్నన్స్ పారామీటర్స్ 7 రిజిస్టర్లు, జాబ్ కార్డు అప్డేషన్, వర్క్ సైట్ బోర్డ్స్ అన్ని సిద్ధం చేసి ఉంచుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎంపీడీఓలు, ఏపీఓలు భౌతికంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో మండలానికి 150 చొప్పున ఫామ్ పాండ్స్ నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేసి, అనుమతులు తీస్కొని వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. ఇక ఫీష్ పాండ్స్ కు సంబందించి మండలానికి 10 చొప్పున నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేసి, అనుమతులు తీస్కొని వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సగటు వేజ్ రేట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ఇంటింటి యాప్ సర్వే ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వేగంగా పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగేంద్ర, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, ఎంపీడీఓలు, ఏపీఓ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పామిరెడ్డి పల్లెలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ - వనపర్తిరూరల్



పామిరెడ్డి పల్లెలో శుక్రవారం నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జండ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు జెండ ఆవిష్కరణ చేశారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం సభ గ్రామ కమిటీ అధ్యక్షులు అధ్యక్షతన సభ నిర్వహించారు ఈ సందర్భంగా కోటం రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులు తెలంగాణలో 25 లక్షల మంది ఉన్నారని నేటికీ తెలంగాణలో 15 లక్షల కార్డులు మాత్రమే ఇచ్చారని ఇంకా పది లక్షల మందికి గుర్తింపు కార్డులు ఇవ్వలేదని కార్మిక శాఖ అధికారులు అడ్డాల దగ్గరికి వెళ్లి సమావేశాలుఏర్ప రిచి ప్రతి కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని 1996 కేంద్ర చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను రక్షించుకుందామని పెంచిన నిర్మాణంలో వాడే ముడి సరుకులు సిమెంటు సీకులు ఇసుక ధరలు తగ్గించాలని గత ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు వెంటనే మోటార్ సైకిల్స్ ఇవ్వాలని పెండింగ్ క్లెయిమ్స్ నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు పెట్టాలని ఆ నిధులను ప్రభుత్వం దారి మళ్లించకూడదని ఆయన డిమాండ్ చేశారుగత ముఖ్యమంత్రి కేసీఆర్ కరోనా కాలంలో ఒక వెయ్యి 5 కోట్లు వెల్ఫేర్ బోర్డు డబ్బులు వాడుకున్నారని వాటిని వెల్ఫేర్ బోర్డులు జమ చేయాలని భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను బోర్డు నిధులు దుర్వినియోగం కాకుండా అన్ని ట్రేడ్ యూనియన్ల అనుభవం కలిగిన నాయకులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ నియమించాలని పారదర్శకంగా నిర్ణయాలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పుట్ట ఆంజనేయులు, భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మదన్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు నందిమల్ల రాములు, మద్దిలేటి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి బాబు సాగర్ కోశాధికారి గట్టు రాములు ,సహాయ కార్యదర్శి కె ఆంజనేయులు ఉపాధ్యక్షులు మల్లయ్య ,కమిటీ సభ్యులు పి ఆంజనేయులు ,తిరుప తయ్య, నాయకులు జంగమయ్యపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యాదగిరి, గ్రామ సంఘం నాయకులు ప్రవీణ్ ,యాదగిరి, కావలి గట్టు పి కురుమూర్తి శివకుమార్, పవన్ కుమార్ సింహాచలం శంకరయ్య పాల్గొన్నారు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

పెండింగ్ వేతనాల చెల్లింపు జాప్యంపై ఆగ్రహించిన ఆసుపత్రి కార్మికులు పరిశుద్ధ కార్మికులు గంటల తరబడి ఆసుపత్రి ఎదుట బైఠాయించారు పుష్కలంగా వేతన నిధులు ఉన్న పూట గడవని స్థితి బాధాకరమని జీవో నెంబర్ 60 పూర్తిస్థాయిలో అమలు చేయాలని కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అంబియన్స్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ అన్నారు వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని జి జి హెచ్ ఎం సి హెచ్ విభాగాలు పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు రావలసిన మూడు నెలల పెండింగ్ వేతనాల చెల్లింపులు తీవ్రమైన నిర్లక్ష్య ధోరణిపై ఆసుపత్రి కార్మికులు ఆగ్రహించారు వేతనాల చెల్లింపు పై పొంతనలేని సమాధానలతో విసిగి చెందిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కార్మికులు ఆకలి గోసుతో శుక్రవారం నాడు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో జిజిహెచ్ ఎంసిఎచ్ లో పారిశుద్ధ భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ విభాగాల కార్మికులు ఉదయం 7 గంటల నుండి సమ్మెకు దిగి గంటల తరబడి ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆందోళనలు చేపట్టారు ఆసుపత్రి వైద్యశాఖ అధికారులు ఆందోళనకారులకు తీవ్రమైన వాగ్వాదం జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది సమ్మె దగ్గరికి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రంగారావు డిసిహెచ్ఎస్ డాక్టర్ చైతన్య గౌడ్ ఆసుపత్రి కార్యము డాక్టర్ ప్రభాకర్లు కార్మికులకు నచ్చజెప్పి పెండింగ్ వేతనాలను ఐదు ఆరు రోజులలో మొత్తం చెల్లించేటట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు మీరు చేస్తున్నటువంటి సమ్మెకు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా పి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల సంక్షేమం కోసం ముందుచూపుతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతినెల వేతన బడ్జెట్ను విడుదల చేస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం కార్మికులకు వేతనాల వేతలు తీరడం లేదని ఆయన అన్నారు ఈ సమస్యపై జిల్లా జాయింట్ కలెక్టర్ వనపర్తి శాసనసభ్యులు మెగారెడ్డిని ప్రణాళిక సంఘం చైర్మన్ చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమ్మెకు ఏఐటీయూసీవనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్,ఏఐటీయూసీ యూనియన్ నేతలు కార్మికులు నరసింహ, గంధం శ్రీను, దర్గాస్వామి ,కుమార్, నరేందర్ మహేష్ కృష్ణ ఆనంద్ ఉదయ్ జలాల్ శ్రీకాంత్, మణికంఠ భరత్ ప్రశాంత్ ,సాయిబాబా, శబాష్ మోహన్ బాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : బీఆర్ఎస్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

కార్యకర్తలకు అండగా ఉంటానని శుక్రవారం నాడు ఎమ్మెల్సీ ఎంపీ ఎన్నికల ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్బంగా మాజీ మంత్రి సింగిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీదీ తెలంగాణ ఆత్మతో ముడిపడిన సంబంధం అని దానిని ఎవరు విడదీయలేరని తెలంగాణపై అదృశ్య శక్తులు ప్రభావం ఉంటుందని అందుకే నేటిపారుదల కార్యదర్శిగా తెలంగాణ వ్యతిరేకి అయిన శక్తి ఆదిత్యాదాస్ ను రేవంత్ రెడ్డి నియమించారని తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు తెలంగాణపై హక్కులపై విషం నూరిపోస్తాడని హైదరాబాద్ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసే కుట్ర జరుగుతుందని 60 లక్షల సైన్యం ఉన్న టిఆర్ఎస్ పార్టీని ఎవరు ఏమి చేయలేరని ఆయన అన్నారు అనంతరం రావుల మాట్లాడుతూ ఎన్నికల ఓటమి రాజకీయ పార్టీల మనుగడకు ముందడుగు అని ఆయన అన్నారు అభివృద్ధిపై కెసిఆర్ నిరంజన్ రెడ్డి శ్రద్ధ చూపడం వల్ల పార్టీ కొంత ఇబ్బంది పడ్డ మాట వాస్తవం అని నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన నిరంజన్ రెడ్డి మరోసారి ఎమ్మెల్యే కావాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేస్తామని అమరవీరుల త్యాగం కంటే అక్షింతలు ముఖ్యమైనయని ఆయన అన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నికల ఓటమితో నేను నిరాశ చెందలేదని కేసీఆర్ ఆశీస్సులు లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తల బలంతో ప్రజల కోసం పోరాటం చేస్తానని ఆయన అన్నారు ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా రాజకీయ పార్టీలు బలపడి ప్రజల మనలను పొంది ఓటింగ్ శాతం పెంచుకోవాలని ఓటమితో ఇంట్లో కూర్చోకుండా విజయం కోసం సుదీర్ఘ ప్రతిపక్ష పాత్ర పోషించాలని తప్పక విజయం సాధిస్తామని అమరుల త్యాగం గుర్తుచేసుకొని తెలంగాణ ప్రయోజనాలు హక్కులు కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర చాలా ఉన్నతమైందని అభివృద్ధి కొట్లాడే సాధించుకోవచ్చని పోరాట స్ఫూర్తికి ఆత్మస్థైర్యానికి నిదర్శనం ఎమ్మెల్సీ గెలుపని ఎమ్మెల్యే మెగారెడ్డి బి ఆర్ఎస్‌ను దూషించడం మానుకోవాలన్నారు. రాబోవు కాలంలో సమిష్టి కృషితో స్థానిక సంస్థలలో విజయం సాధిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు రాజ వరప్రసాద్ ఇబ్రహీం నాగం తిరుపతిరెడ్డి అభిలాష్ రావు, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్, బి లక్ష్మయ్య, రమేష్ గౌడ్ ,ఎంపీపీలు కృష్ణ నాయక్ ,సేనాపతి మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, జెడ్పిటిసిలు, రఘునాథ్‌రెడ్డి, భీమన్న సమ్యానాయక్, తిరుపతయ్య, మార్కెట్ డైరెక్టర్ విజయకుమార్ నందిమల్ల అశోక్ కౌన్సిలర్లు నాగన్న యాదవ్ కంచరవి, అలేఖ్య, తిరుమల్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘు వర్ధన్ రెడ్డి ,మాధవరెడ్డి ,నరేష్ రెడ్డి సూర్యవంశం, గిరి, కార్తీక్ ,సునీల్,వాల్మీకి తదితరులు పాల్గొన్నారు

ఊర చెరువు కాల్వను అండర్ డ్రైనేజీగా నిర్మించాలి



అమరచింత:మున్సిపాలిటీ లోని ఊర చెరువు కాలువను అండ ర్ డ్రైనేజీగా నిర్మించాలని 8వ వార్డు కాలనీ వాసులు శుక్రవారం అమరచింత పుర పాలక కమీషనర్‌కు వినతి పత్రం ఇచ్చారు.పట్ట ణంలోని జామా మసీదు వెనుకనుంచి తహసీల్దార్, మొసట్ల, మీదుగా మాల వీధి చివర వరకు ఉన్న ఊర చెరువు కాలువను మార్చి అండర్ డ్రైనేజీగా నిర్మించా లని కాలనీవాసులు కే రాజన్న, ఎస్ నారాయణ, మహేందర్ జీ, ప్రసాద్ డిమాండ్ చేశారు.గత అనేక ఏండ్లుగా పట్టణ నడిబొడ్డున ఉన్న చెరువు కాలువ ప్రవహిస్తున్నది. పట్టణంలోని అన్ని వీధుల నుంచి వచ్చే మురుగు కాలువ నీటి అంతయు ఆ కాల్వ పడి ప్రవహిస్తున్నదని తెలిపారు. మురుగునీరు వచ్చి చేరడంతో కాలువ చుట్టుప్రక్కల ప్రాంతాలవారికి మురుగు నీటితో దుర్గంధం వెదజల్లుతూ ఆ ప్రాంతవాసులు అనేక రోగాల బారిన పడుచున్నారని ఆందోళన చెందారు.మురుగు నీటితో నిండి ఉన్న చెరువు కాలువలో దోమలు, విషపురుగుల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.అనేకసార్లు ఊర చెరువు కాల్వను అండర్ డ్రైనేజీగా మార్చాలని అధికారులకు విన్నవించినా లాభం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. పురపాలక కమిషనర్ ఆ కాలువను అండర్ డ్రైనేజీగా మారుస్తానని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు.పురపాలక సమావేశంలో కూడా తీర్మానం చేయకపోవడం చాలా విచారి విచారించ దగ్గ విషయమని తెలిపారు. తక్షణమే ఆ కాల్వను అండర్ డ్రైనేజ్‌గా మార్చాలని, లేనిపక్షంలో కాలనీవాసులతో పెద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

విప్లవ వీరుడు చేగువేరా



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



వనపర్తి : విప్లవ వీరుడు చేగువేరా జీవిత చరిత్రను పోరాట పటిమను స్ఫూర్తి పొందాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రజలను ప్రభావితం చేసిన విప్లవ నాయకుడు చేగువేరా జయంతి వేడుకల సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ విప్లవ కారుడు, వైద్యుడు, రచయిత, మేధావి, గెరిల్లా నాయకుడు సైనిక సిద్ధాంతకర్త క్యూబన్ విప్లవంలో ముఖ్యుడని చెప్పారు. చేగువేరా అసలు పేరు ఎర్నేస్టో. చేగువేరా అని, 1928 జూన్ 14న అర్జెంటినాలో రోసారియోలో జన్మించారని తెలిపారు. ఆయనకు అస్తమ వ్యాధి ఉండేదని, వ్యాధితో పోరాడుతూనే విప్లవ పోరాటాలు చేశారన్నారు. అమెరికాలో పర్యటన సమయంలో అక్కడ పేదరికాన్ని చూసి చలించిపోయారన్నారు. దీనికి కారణం ఆర్థిక తారతమ్యాలు, ఏకత్వాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థ, నూతన వలసవాద సామ్రాజ్యంలేనని భావించారన్నారు. రౌల్ ఫీడెల్, కాస్ట్రోలను కలిశారని తెలిపారు. అప్పటి నుంచి వారితో భుజం భుజం కలిపి క్యూబాను బాటిష్ట పాలనా నుంచి విముక్తి చేయడానికి పోరాడారని తెలిపారు. క్యూబా తిరుగుబాటు తర్వాత ఏర్పడిన ప్రభుత్వం లో అనేక ప్రధాన బాధ్యతలను స్వీకరించారన్నారు. మంచి వ్యవసాయ సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. జాతీయ బ్యాంక్ అధ్యక్షునిగా క్యూబా సైనిక దళాల బోధన నిర్దేశకునిగా ప్రపంచవ్యాప్తంగా పర్యటనలు చేశారన్నారు. గెరిల్లా యుద్ధం గ్రంథాన్ని రాశారన్నారు. దక్షిణ అమెరికాలో ఆయన జరిపిన యూత్ మోటార్ సైకిల్ యాత్ర జ్ఞాపకాలు ఆధారంగా పుస్తకం రాశారన్నారు. చేగువేరా 1965లో క్యూబాను వదిలి కాంగో వెళ్లి బొలివియా లోను యుద్ధలకు నాయకత్వం వహించారన్నారు.బొలివియా యుద్ధం లో పాల్గొని 1967 అక్టోబర్ 9న అక్కడే సైనికధికారులకు పెట్టుబడి కాల్చివేతకు గురయ్యారని తెలిపారు.పుట్టిన దేశం వదిలి ప్రపంచ పీడితుల పక్షాన వివిధ దేశాల్లో పోరాటాలు చేస్తూ అసువులు బాసి ఆధునిక విప్లవం మీద తనదైన ముద్ర వేశారన్నారు. కార్యక్రమం లో సెక్రటేరియట్ మెంబర్ ఏ లక్ష్మి ఉమా సాయిలీల, బాబు, పాల్గొన్నారు

వనపర్తి రూరల్ :వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శుక్రవారం చేగువేరా 96వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ అర్జెంటీనా విప్లవకారుడు డాక్టర్ ఇంజనీర్ బహుభాషా కోవిదుడు రచయిత కవి మేధావి దౌత్య వేత పరిపాలన దక్షుడు వ్యూహకర్త అని, క్యూబా విప్లవ కమ్యూనిస్టు మార్క్ లిస్ట్ ఉద్యమ నేత అని గెరిల్లా యుద్ధం మార్గదర్శకుడని విప్లవ ఉద్యమ నాయకుడని ఆయనను కొనియాడారు. ఈయన వ్యక్తిగత ప్రయో జనాలను పదవులను హెూదాలను పేరు ప్రతిష్టలు కోరుకో లేదని అమెరికా లాటిన్ అమెరికా ప్రజలను ఆర్థిక రాజ కీయ సాంఘిక దోపిడి నుంచి విముక్తి చేయాలనుకున్నాడని ఆయన అన్నాడు. ఎప్పుడు మరణం సమీపించిన స్వాగతం పలుకుతామని యుద్ధభేరి మరో జీవికి వినిపించాలని చేతిలోని ఆయుధాన్ని మరో చేయి అందుకోవాలని ఆయన మాటలను గుర్తుకు చేశాడు.ఈయన విప్లవం కోసం జీవించాడని విప్లంలోనే మరణించడానికి ఈయన పరాయి దేశంలో సమసమాజ స్థాపన కోసం విప్లవాని



విజయవంతం చేయడంలో మంచి పాత్ర పోషించా లన్నారు.ఈయన యుద్ధక్షేత్రంలో ఏమాత్రం బెరుకు లేకుండా ప్రపంచ దేశాలకు ప్రపంచ యోధుడుగా గుర్తుండిపోయారని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకంటి నరసింహ శర్మ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, దళిత సంఘాల నాయకులు ఆనంద్ ,రాందాస్ రెడ్డి ,సేవా సంఘం నాయకులు కృపాకర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, అడ్వకేట్ కృపానందం గౌడ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

వీపనగండ్ల: మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వ ర్యంలో చేగువేరా జయంతి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ ఎఫ్ఐ కమిటీ సభ్యులు మేకల, రాకేష్ చేగువేరా చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆంధ్ర సెంట్రల్ యూనివర్సిటీ కమిటీ సభ్యులు మేకల ,రాకేష్ మాట్లాడుతూ ఆసియా దేశాల్లో అనిచివేతపై గెరిల్లా పోరాటాలు నడిపి స్వాతంత్ర ఫలాలు అందించిన ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా అని కొనియాడారు.వారి ఆశయ సాధన కోసం,విద్యార్థి, విద్యార్థినిలు యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గ్రామ నాయకులు ఆఫ్రిద్, సల్మాన్, షబ్బీర్, అయాన్ ,మజీద్ చాంద్ పాషా, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతలలో శుక్రవారం ఉదయం 10గంటలకు బాలుర ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. పాఠశాలలో ఈ సంవత్సరం నూతనంగా చేరిన విద్యార్థుల పలకలపై అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఆలూరి అరుణ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు బాలమణి, వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు శారద, రజితలు అక్షరాలు దిద్దించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ అక్షరాల ద్వారా, చదువు ద్వారానే మన జీవితాలు బాగుపడతాయని, మనం పొందిన జ్ఞానాన్ని ఎవ్వరు దొంగిలించలేరన్నారు. జ్ఞానవంతులకు సమాజంలో గౌరవం లభిస్తుంది, అదేవిధంగా మన ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతాయి. కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చి ఉపాధ్యాయులు బోధించే విషయాలను శ్రద్ధగా విని, అవగాహన చేసుకుని వాటిని నేర్చుకొని బాగా చదువుకుంటూ భవిష్యత్తులో గొప్పస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

నూతన రేషన్ కార్డులు ఇవ్వాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్‌లో 2024 నూతన తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అవలంబించిన విధానాలను అనుసరించకుండా, నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నూతన రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. రేషన్ కార్డు ఉంటేనే అన్నిటికీ అర్హతలు కులం, ఆదాయం ధృవపత్రాల కొరకు, పెళ్లయిన నూతన వధూవరులకు, ఆరోగ్యశ్రీ వర్తించాలన్న, నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలన్నా, ప్రతి ఒక్క దానికి అనుసంధానమైనది రేషన్ కార్డు. అందుకనే కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి నూతన రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రేషన్ కార్డు ఇచ్చే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఏకాంబరం, బాలపీరు, పి.శంకరయ్య పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పిల్లల ఉచిత విద్యపై డీఈఓకు వినతి



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలు ఉచిత విద్యను పొందుటకు సర్క్యులర్ జారీ చేయాలని టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు కానాపురం ప్రదీప్, ఐజేయూ జాతీయ నాయకుడు జెమినీ సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులును కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా టీయూడబ్ల్యూజేహెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో అండ్ వీడియో, డెస్క్ జర్నలిస్ట్ పిల్లలకు గతంలో మాదిరి ఈ ఏడాది (2024-25) కూడా ప్రైవేట్ పాఠశాలలలో ఉచిత విద్యను అందించుటకు సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓను కోరమన్నారు. గత కొన్నేళ్లుగా జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే విధానాన్ని కొనసాగిస్తూ ఒక్కో జర్నలిస్టు కుటుంబంలోని ఇద్దరు పిల్లల వరకు ఉచిత విద్యను అందించే విధంగా జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. గతంలో మాదిరిగానే ఈ విద్యా సంవత్సరానికి కూడా ఒక సర్క్యులర్‌ను జిల్లాలోని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు జారీ చేయాలని కోరగా, ఇందుకు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సానుకూలంగా స్పందిస్తూ, ఒకటి రెండు రోజుల్లో సర్క్యులర్‌ను అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేష్ గౌడ్, 6 టీవీ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ ఉమాశంకర్, అహ్మదుల్లా ఖాన్, బాబు సాగర్, ఫోటో జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు కపిలవాయి రాజు, జర్నలిస్టులు సత్యం, బాలస్వామి, ఎంఆర్కే న్యూస్ రామకృష్ణ, మహమ్మద్ సాదిక్, ఏటిగడ్డ వెంకటేష్, ఆనంద్, 19 టీవీ శేఖర్, బిగ్ టీవీ ప్రకాష్, ఫోటో జర్నలిస్ట్ వీరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కి ఎంపికైన విద్యార్థులు



నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వరలక్ష్మి, యశ్వంత్ గౌడ్, మధు, చరణ్, ఝాన్సీ రాణి అనే 5మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. జిల్లాలో అత్యధిక మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో జిల్లాస్థాయిలో గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 8వ తరగతి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఉపకారవేతనాన్ని అందించుటకు ప్రతి సంవత్సరం ఈ పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం వారికి రూ.12వేలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులను ఈ ఫలితాల సాధన కోసం కృషిచేసిన ఉపాధ్యాయులు వెంకటేష్, నర్సింహులు, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీ నరసింహ రెడ్డిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ ఉపాధ్యాయులు అభినందించారు.

మేనేజర్‌కు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



పెంట్లవెల్లి మండలం జటప్రోల్ గ్రామంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ శుక్రవారం బదిలీ కావటంతో యూనియన్ బ్యాంక్ సభ్యులు ఆయనకు వీడ్కోలు పలుకుతూ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసిన తక్కువ కాలంలోనే తనకు తమ తోటి ఉద్యోగులతో ఎంతో అనుబంధం ఏర్పడిందని తమను విడిచి వెళ్లడం చాలా బాధాకరంగా ఉందన్నారు. తమ తోటి ఉద్యోగులు కూడా మేనేజర్ అందరితో కలిసిపోతూ అందరిని సోదర భావంతో మాకు ఎంతగానో సహకరించే వారిని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సందేశ్, శివ, ఓ బై, నరేందర్ రెడ్డి, రవి, యుగంధర్, బ్యాంకు కస్టమర్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు రాజ్ కుమార్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : డీఈఓ గోవిందరాజులు

నవతెలంగాణ-కోడేరు



ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలు అతిక్రమించి ఫీజులు వసూలు చేయడం గానీ, పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు విక్రయించడం కానీ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని డీఈఓ గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ప్రతి పాఠశాలలో కచ్చితంగా ఫీజులకు సంబంధించిన వివరాలను గోడ పట్టికపై ఉంచాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేటు పాఠశాలలు పుస్తకాలు విక్రయించడం గానీ, అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడడం గానీ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి పాఠశాల ఫీజుల వసూలు కై మూడు నెలలకు ఒకసారి మాత్రమే ఫీజులు వసూలు చేసేవిధంగా సంవత్సరంలో మూడుసార్లు ఫీజులు వసూలు చేసుకోవాలన్నారు. ఫీజుల వసూలు విషయంలో విద్యార్థుల మానసిక స్థితిపై అట్టి ప్రభావం పడకుండా తల్లిదండ్రుల సహాయంతోనే ఫీజులు వసూలు చేసుకోవాలన్నారు. ఇట్టి విషయాలపై ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

ఆస్పత్రిలో రక్త నిల్వలను పెంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్
- ప్రతి వ్యక్తి రక్తదానం చేయాలి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి జిల్లా ఆస్పత్రిలో రక్త నిల్వలను పెంచుకోవాలని, ఆస్పత్రి బ్లడ్ బ్యాంకును మరింత బలోపేతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. జిల్లాలోని యువకులు అధిక సంఖ్యలో రక్తదాన శిబిరానికి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. జిల్లాలో రక్త నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, రక్తదానం చేయడం ద్వారా మరొకరికి మేలు చేసిన వారవుతారని, ప్రాణదానం చేసిన వారవుతారన్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వలను పెంచుకోవాలని, బ్లడ్ బ్యాంకులను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి వ్యక్తి కూడా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. 40 సార్లు రక్తదానం చేసిన శ్రీనును ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. రక్తదానం చేసిన వారందరినీ ప్రశంసిస్తూ సర్టిఫికెట్లను అందజేశారు. 50 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిబ్బందిని, జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులను కలెక్టర్ అభినందించారు. అనంతరం ఆస్పత్రి అంతా కలియ తిరుగుతూ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రికి సాధారణంగా పేషెంట్లు, గర్భిణీలు రోజుకు ఎంత మంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రఘు ఆస్పత్రిలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆస్పత్రి సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయిబాబు, సెక్రటరీ సురేష్ బాబు, ట్రెజరర్ నాగరాజు, రెడ్‌క్రాస్ జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డబ్బాలను తొలగించాలి కార్యదర్శికి వినతి





విద్యార్థి తల్లిదండ్రులు తూర్పు దిక్కున గేటు అమర్చాలని పాఠశాల యజమాన్యాన్ని, పంచాయతీ కార్యదర్శిని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం సదగోడు గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల పక్కన కాంపౌండ్ వాల్ చుట్టూ డబ్బా షాపులు ఉండటం వలన పాఠశాలకు వెలుతురు, గాలి రావడం లేదని, అలాగే డబ్బులు ఉన్న స్థానంలో డబ్బులు తొలగించి అదే స్థానంలో గేటు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి అవాఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాఠశాల విద్యార్థులకు భద్రత కల్పించాలనే కృషితో గ్రామ పంచాయితీ కార్యదర్శిని గ్రామ పెద్దలు, విద్యార్థులు, పాఠశాల యజమాన్యం సమక్షంలో వినతిపత్రం సమర్పించారు. మండలంలో వివిధ గ్రామాలకు ఇసుక రవాణా పాఠశాల ముందు ఉన్న బీటీ రోడ్డు పైన రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లు ఇటు అటు వెళ్తుంటాయి. ప్రస్తుతం ఉన్న పాఠశాల ప్రధాన గేటు రోడ్డు దగ్గరలో ఉన్నందున భయాందోళనకు గురైన

పాఠశాల కాంపౌండ్ ఆనుకొని నాలుగు డబ్బాలు ఏర్పాటు చేశారు..



షాపుల వల్ల పాఠశాల యజమాన్యం, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని న్యాయపరంగా చర్యలు తీసుకొని షాపులను తొలగించాలని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు వినతిపత్రంతో మా దృష్టికి వచ్చింది. షాపు యజమానులకు నోటీసులు ఇస్తున్నాం. ఏడు రోజులలో తొలగించాలని నోటీస్‌లో పేర్కొన్నాం. తొలగించని ఎడల పంచా యతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి, సదగోడు.

28న క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక

నవతెలంగాణ-కందనూలు



తెలంగాణ రాష్ట్రంలో గల వివిధ క్రీడల పాఠశాలలో ప్రవేశాల కొరకు ఈ నెల 28న ఉదయం 8గంటల నుండి జిల్లా పరిషత్ హైస్కూల్(బాలుర) గ్రౌండ్ నందు జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి వి.సీతారాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (SATG) ఆధ్వర్యంలో హకీంపేట్‌లో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాల కోసం 8 నుండి 9ఏండ్లు గల బాల, బాలికలు కొరకై రాష్ట్రస్థాయి సెలెక్షన్స్ 2024 జూలై నెలలో నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాను సారం, నాగర్‌కర్నూల్ జిల్లాలో బాల, బాలికలకు జిల్లాస్థాయి ఎంపికలు ఈ నెల 28న జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలుర) క్రీడా మైదానం (గ్రౌండ్), మెయిన్ రోడు, నాగర్‌కర్నూల్ నందు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలకు వచ్చే వారి వయస్సు 8 నుండి 9ఏండ్లు అనగా 01-09-2015 నుండి 31-08-2016 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఆధార్ కార్డ్, స్టడీ సర్టిఫికెట్ (ప్రస్తుత పాఠశాల నుండి), జనన ధృవీకరణ పత్రం (MRO/Municipality), 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కమ్యూనిటీ సర్టిఫికెట్ (కులం), పది పాస్‌పోర్టు సైజు ఫోటోలు ధృవపత్రాలు ఒరిజినల్, 2 జతల జిరాక్స్ కాపీలను తమ వెంట తీసుకొని రావాలని తెలిపారు.

నిర్వహించే పరీక్షల వివరాలు..

ఎత్తు, ఫ్లెక్సిబిలిటి టెస్ట్, వర్టికల్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, బరువు, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, 6 X 10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం.

విధి నిర్వహణలో సమయపాలన పాటించాలి



- సీఈవో గోపాల్ నాయక్

నవతెలంగాణ-తెలకపల్లి

విధి నిర్వహణలో ఉద్యోగులు, సిబ్బంది సమ యపాలన పాటించి తమ పనులను సక్రమంగా నిర్వహించాలని నాగర్‌కర్నూలు జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని చిన్నముద్దునూర్, కార్వాంగ, తాళ్లపల్లి తదితర గ్రామాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల నిధులను విని యోగించుకొన్న వాటి వివరాలను, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను సంబంధిత ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, పంచాయతీరాజ్ ఏఈ మల్లారెడ్డి గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి, తిరుపతయ్య, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుసకాల పంపిణీ



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయుడు బాలయ్య ఆధ్వర్యంలో పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ రాజయ్య, విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.

భాష పండితుల రెండు దశాబ్దాల కోరిక నెరవేరిన రోజు

- రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాషా పండితులు, పీఈటీల పదోన్నతులకు పూర్తిస్థాయిలో అడ్డంకులు తొలగిపోయాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భాషా పండితుల 20ఏళ్ల కల సహకారానికి సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ సుప్రీంకోర్టులో ఎస్జీటీలు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు పండితులు పీఈటీలకు అనుకూలంగా ఇచ్చిన డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఎస్జీటీల పిటిషన్ను డిస్మిస్ చేసిందని విజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం సుప్రీంకోర్టులో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయకుమార్ శ్రీనివాసులు పాల్గొని సుప్రీంకోర్టు తీర్పును హర్షణ వ్యక్తం చేశారు. నేటి సుప్రీంకోర్టు తీర్పుతో భాషా పండితుల రెండు దశాబ్దాల కల నెరవేరిన రోజు అన్నారు. భాషాపండితుల పోస్టుల అప్డేడేషన్ కొరకు గత ప్రభుత్వం ఇచ్చిన సర్వీసురూల్స్ జీఓలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దుచేస్తూ భాషాపండితులకు అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పును వెలువరించారు. ఈ కేసుపై ఎస్జీటీలు సుప్రీంకోర్టు వేరేషన్ బెంచ్‌లో కేసు దాఖలు చేయగా సుప్రీంకోర్టు కేసును డిస్మిస్ చేసి భాషా పండితులకు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్థించింది. భాషాపండితుల పక్షాన సీనియర్ కౌన్సిల్ సురేందర్ రావు, మాదిరాజు శ్రీనివాసరావు వాదించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ షెడ్యూలనే పండితుల అన్‌ఇనేషన్ పూర్తి వేయాలని అధికారులను ఆదేశించింది. ఢిల్లీ సుప్రీంకోర్టులో జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్తు అధ్యక్ష కార్యదర్శి విజయ్ కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



గుట్టుచప్పుడు కాకుండా ఆలయ భూమికి టెండర్

- 24వేలతో సొంతం చేసుకున్న రాచకొండ గోపి

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఉరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో దేవాలయ భూములకు టెండర్ గుట్టుచప్పుడు కాకుండా వేశారన్న విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. శుక్రవారం ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ ఈఓ సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వీణదరి అధ్యక్షతన ఊరుకొండ శివారులోని సర్వే నెంబరు 396, 398లో గల 14 ఎకరాల వ్యవసాయ భూమికి టెండర్లు వేయగా ఊరుకొండ గ్రామానికి చెందిన రాచకొండ గోపి వేలంపాటలో రూ.24వేలు పాడి ఒక సంవత్సరానికి టెండర్ దక్కించుకున్నారు. దేవాలయంలో హుండీ లెక్కింపు, వివిధ రకాల టెండర్లు గుట్టుచప్పుడు కాకుండా చేయడం వెనక ఉన్న ఆంతర్యమే మిటని మండల ప్రజలు, భక్తులు చర్చించుకుంటున్నారు. ఆలయంలో తమ ఇష్టా నుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ మల్లురవిని సన్మానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులుగా విజయం సాధించిన డాక్టర్ మల్లు రవిని సీపీఐ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాలనరసింహ, జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి బిజ శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు తన్నీరు మల్లయ్య ఉన్నారు.

పాఠశాల పరిశీలన

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని యాపట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజయ్‌కుమార్, కో-ఆప్షన్ నెంబర్ ఎండీ.జాంగిర్, యువకులు శుక్రవారం యాపట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.షాకీర్ పాష మాట్లాడుతూ పాఠశాల అదనపు గదుల నిర్మాణం సగం ఆగిపోయిందని, అదేవిధంగా పాఠశాలల్లో చిన్నచిన్న రిపేర్లు ఉన్నాయన్నారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేదని వారి దృష్టికి తెచ్చారు. మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి అదనపు గదుల నిర్మాణం పూర్తి చేయించేందుకు, పాఠశాలలో ఉన్న చిన్న చిన్న రిపేర్లను పూర్తి చేయించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ జూన్ 6న అదృశ్యమైనట్లు ఎస్సై వీరబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఊరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన వాడ్యాల స్వాతి అనే మహిళ జూన్ 6న జడ్చర్ల పట్టణంలో గల తన మేనమామ అయిన నాగరాజు ఇంటికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయిందని.. ఇంతవరకు తిరిగి ఇంటికి రాలేదని భర్త సుదర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఇట్టి మహిళ ఆచూకీ తెలిసినవారు ఊరుకొండ పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వగలరని లేదా సెల్ ఫోన్ నెంబర్ 8712657754 కు ఫోన్ చేసి ఆచూకీ తెలిపాలని ఎస్సై వీరబాబు పేర్కొన్నారు.

ఉపాధి కూలీలకు ఆర్థిక పొదుపుపై అవగాహన

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల వారిచే ఉపాధి కూలీలకు ఆర్థిక పొదుపుపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రూపేష్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం నా మొదటి ప్రాధాన్యత : ఎమ్మెల్యే

ఉప్పునుంతల : విద్య, వైద్యం, ఇరిగేషన్, ఇండస్ట్రీస్ నా మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం అచ్చంపేట ఏరియా ఆస్పత్రి సర్జికల్ క్యాంప్‌లో భాగంగా శనివారం జరిగే ఉప్పునుంతల, వంగూరు, చారకొండ మండలాలకు చెందిన వారికి టుబెక్టమి ఆపరేషన్‌లకు సంబంధించిన ఏర్పాట్లను మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద స్థానిక వైద్యాధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్య అధికారులు సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామ్రాజ్య వాదుల గుండెల్లో వణుకు పుట్టించిన విప్లవ శిఖరం చేగువేరా

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
- చే స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

నవతెలంగాణ-కందనూలు

సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు గౌడ్, ప్రేమ్ కుమార్ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ సమితి ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యాలయ కేంద్రంలో లక్ష్మణాచారి కార్యాలయంలో చేగువేరా 96వ జయంతిని నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు చేగువేరా చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో కాస్ట్రోతో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్ర్యం రావడంలో ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారన్నారు. బొలివియా దేశ స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారనికొనియాడారు. అంతటి పోరాట చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి చేగువేరా అని, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడని, ఆ ఉద్యమ కారుని పోరాట స్ఫూర్తితో విద్య వ్యతిరేక విధానాలపై, దేశంలో ఉన్న అసమానతలపై, ఆకలి లేని, పేదరికం లేని, అత్యాచారాలు లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నరేష్, మొక్బూద్ పాల్గొన్నారు.

జీహెచ్ఎంకు ఘన సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉట్కూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు ఇటీవల పదోన్నతిపై వచ్చిన జీహెచ్ఎం కుసుమని పీ ఆర్ టీయూ ఉట్కూర్ మండల శాఖ మండల అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ మండలానికి ఐదుగురు జీహెచ్ఎంలు రావడం హర్షణీయమన్నారు. వారి రాకతో పాఠశలలు మరింత సమర్థవంతంగా నిర్వహణ కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు . జీహెచ్ఎంలు పదవీ బాధ్యతలు చేపట్టిన పాఠశాలలే కాకుండా ఆ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలు కూడా నిరంతర పర్యవేక్షణతో బలోఎతం కావడానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకురాలు సభా సుల్తానా, జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సురేష్, చంద్రకళ, సునంద, భ్రమరాంబ, మహేష్, ఫజ్లూర్ రహమాన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్‌కు జాజాపూర్ విద్యార్థి ఎంపిక



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని జాజాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ డీఈసీ 2023 ఎనిమిదో తరగతి విద్యార్థి అరిగి రిత్విక ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి తెలిపారు. విద్యార్థికి పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు భారతి,ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ నారాయణపేట జిల్లా నుంచి 46 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల నుంచి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావాలని, ఎంపికైన విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.12 వేలు విద్యార్థి అకౌంట్లో జమ కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా బృందం బీజీ కనకప్ప, హెచ్. భాను ప్రకాష్, లక్ష్మణ్, శోభారాణి, మధుసూదన్ రావు, నిర్మల, శిరీష తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

నవతెలంగాణ - నారాయణపేట

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగ వంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయా లని అధికారులను సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జీఎల్ ఎం, టీఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసీల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సీసీఎల్ఏ కమిషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజి స్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహ రించా లని సూచించారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి, ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల,తహసీల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే గురువారం నాటికి పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లాలో 2,940 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిలో కలెక్టరేట్ లో 1023, ఆర్డీవో స్థాయిలో 316, తహసీల్దార్ల నుంచి 1,601 ఉన్నాయని తెలిపారు. నారాయణపేట, మక్తల్, మరికల్, మద్దూర్ మండలాలలో అధికంగా పెండింగ్లో ఉన్నందున ఆ మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించి దరఖాస్తులు వేగ వంతంగా పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏ.ఓ.నర్సింగరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ కొళాయి.. సర్వేను పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో మిషన్ భగీరథ కొళాయి కనెక్షన్లపై ఈ నెల 7 నుంచి పంచాయతీ కార్యదర్శులు మొబైల్ యాప్ ద్వారా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే నారా యణపేట మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న కొళాయి కనెక్షన్ల సర్వేను పరిశీలించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మొబైల్ యాప్ లో సర్వే ఎలా చేస్తున్నారు? ఏమేమి వివరాలు యాప్ లో నమోదు చేస్తున్నారనే విషయాలను పంచాయతీ కార్యదర్శి ఫోన్ ద్వారా కలెక్టర్ పర్యవేక్షించారు. యాప్‌లో ఇంటి యజమానితో పాటు ఇంట్లో ఉండే స్త్రీ పురుషుల వివరాలు, వారి ఆధార్ కార్డుల నెంబర్లను నమోదు చేయాలని, పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. మొబైల్ యాప్ సర్వేను కుళాయి కనెక్షన్ ఫోటోలు, సమగ్ర వివరాలతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ డీపీఓ సుధాకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల (బాలుర)ను.. దామరగిద్దలో ఏర్పాటు చేయాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - నారాయణపేట

దామరగిద్ద మండలకేంద్రంలో ఉండాల్సిన గురుకుల పాఠశాల (బాలుర) జిల్లా కేంద్రంలో కొనసాగుతున్నది. శుక్రవారం గురుకుల పాఠశాల (బాలుర)ను దామరగిద్ద మండలంలోని కొనసాగించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల ప్రజలు నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల నాయకులు జోషి మాట్లాడుతూ దామరగిద్ద మండలంలో సొంత భవనం లేక నారాయణపేటలో గురుకుల (బాలుర) పాఠశాల కొనసాగుతున్నదని అన్నారు. గురుకుల పాఠశాల (బాలుర)ను తక్షణమే దామరగిద్ద మండల కేంద్రంలో నిర్వహించాలని కోరారు. అక్కడ విద్యార్థులు ఒకే దగ్గర చదువు కోవడం, తినడం, పడుకోవడం జరుగు తుందన్నారు. విద్యార్థులు కాలకృత్యాల కోసం చాలా ఇబ్బందిగా ఉన్నదని వాపోయారు. సక్ర మంగా నీటి వసతి లేదని గురుకుల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉందని, ఇది గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులహాస్టల్‌కు పిల్లలను పంపడానికి వెనుకంజ వేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని దామరగిద్ద మండలంలో నూతన భవనం నిర్మించి గురుకుల పాఠశాల (బాలుర)ను కొనసాగించాలని కోరారు. ఇట్టి విషయమై ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆనంద్,మహేష్,అశోక్, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట మండలంలోని పేరపళ్ల గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, ఫోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్, గృహహింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివా హాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘా యిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలా పాలను ఎప్పుడూ గమనిస్తూ ఉండా లని, బాల్య వివాహలను ప్రోత్సహించే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.బాల్య వివాహాలు చేయరాదని సూచి ంచారు. సైబర్ నేరాల బారిన పడ కుండా అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం అందించాలని సూచి ంచారు. నారా యణ పేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్ర తకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని అన్నారు. ఆపద సమయంలో షీ టీమ్ నంబర్ 87126 70398 కు ఫిర్యాదు చేయాలని కోరారు. పోలీసు శాఖ తరపున కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108, 100,112 లకు ఫోన్ చేసి పోలీస్, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్క రూ మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు బల్‌రాజ్, సమీనా, సఖి సెంటర్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి : ఎంపీడీవో

నవ తెలంగాణ - ఊట్కూర్



అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని ఎంపీడీవో ధనంజయగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దజట్రం, అవుసలోనిపల్లి గ్రామాల్లోని పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పను లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పనులు చేస్తున్న ఏజెన్సీ వారితో మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు . అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి ప్రహరీ మరమ్మతుల పనులను పరిశీలించి పనుల్లో వేగం పెంచాలన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన



నవ తెలంగాణ - నారాయణపేట

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం ఈ నెల 20 వ తేదిన జరపుకొనే సందర్భంగా నారాయణపేట పట్టణంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ నరసింహారావు సగరి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పిల్లలలో నులి పురుగుల నుంచి సంభవించే వ్యాధు లు జ్వరం, రక్త హీనత, పౌష్టిక ఆహారం లోపంతో వచ్చే మానసిక, శారీరక ఎదుగుదల లేకపోవడం జరుగుతుందని ఈ వ్యాధులు రాకుండా ఉండాలంటే శారీరక వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, చిన్న పిల్లలు మట్టిలో ఆడుకున్న తరువాత చేతులను శుభ్రపరచుకోవాలని, గోర్లని కత్తరించాలని, పిల్లలను ఆరు బయట మలవిసర్జన చేయిం చారాదని, నులి పురుగుల నివారణకు చిన్నారులు ప్రతి ఒక్కరూ అల్బెండెజాల్ మాత్రను ఒక సంవత్సరం నుంచి రెండున్నర సంవత్సరాల పిల్లలకు సగం (1/2) మాత్ర 5సంత్సరాలలోపు పిల్లల నుంచి 19సం వత్సరాల్లోపు పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగిం చాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని కాచి వడబోసిన తర్వాత తాగాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు డాక్టర్ సూచనలు పాటించే విధంగా చూచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , సూపరిం టెండెంట్ శోభారాణి, సూపర్‌వైజర్ యాదమ్మ, ఫార్మసిస్ట్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఏఎన్ఎం లు పుష్ప, సరస్వతి, రామేశ్వరి, పుష్పలత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవ తెలంగాణ - నర్వ

పోలీసులకు భయపడి తనను ఏమైనా చేస్తారేమో అన్న భయంతో ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించిన వైద్యం కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మున్నూరు శేఖర్‌రెడ్డికి ఇదే గ్రామానికి చెందిన వ్యక్తులతో కొన్ని రోజుల కిందట చిన్నచిన్న గొడవలు ఉన్నాయని , అదే విషయంలో గతంలో నర్వ పోలీస్ స్టేషన్లో పనిచేసిన పోలీసు అధికారి కేసు విషయంలో శేఖర్‌ను ముద్దాయిగా చేరుస్తూ కేసు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేయడం జరిగినదని మృతుడి తండ్రి, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలల పునః ప్రారంభోత్సవ కార్యక్రమం, ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు, గ్రామస్తులు నర్వ గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలానికి అతి సమీపంలో జాండ్ర గుట్ట వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. అదే సమయంలో పొలం పనుల్లో ఉన్న శేఖర్, వారి కుటుంబ సభ్యులు ఇక్కడ హాస్టల్ నిర్మిస్తే వారు వాడే టాయిలెట్స్, ఇతర వాటి వల్ల దుర్గంధం వెదజల్లడంతో పాటు తమ పొలానికి నష్ట వాటిల్లుతుందని, పొలానికి నష్టం వాటిల్లకుండా కాలేజీ నిర్మాణాన్ని చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే, మండల అధ్యక్షుడు, శేకర్‌ల మధ్య కొంత వాగ్వాదం జరిగింది. నర్వ పోలీస్ స్టేషన్‌లో గతంలో పనిచేసిన పోలీసు అధికారి మళ్లీ ఇక్కడకు తీసుకువస్తున్నట్లు వారి ద్వారా సమాచారం తెలుసుకున్న మున్నూరు శేఖర్ గురుకుల పాఠశాల స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేకు ఇంతకుముందు పనిచేసి వెళ్లిన ఎస్ఐని మళ్లీ ఇక్కడకు ఎందుకు తీసుకు వస్తున్నారని, ఆయన ఇక్కడ పనిచేసిన సమయంలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆ పోలీస్ అధికారిని మళ్లీ ఇక్కడకు తీసుకు రాకూడదని ఎమ్మెల్యే,మండల నాయ కు లతో గట్టిగా మాట్లాడడంతో సాయంత్రం పిలిపించి మాట్లాడేందుకు శేఖర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకు రావాలని పోలీసులు శేకర్ ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. మళ్లీ ఇంటికి పోలీసులు రావడంతో గతం లో పోలీసుల ఇబ్బందులకు భయపడిన మళ్లీ ఏమి చేస్తారో అనే భయంతో మృతి చెం ది ఉంటారని ఆనుమానం వ్యక్తంచేశారు.



నా భర్త చావుపై ఎవరిపై అనుమానం లేదు..

తమ వ్యవసాయ పొలం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో గురుకుల పాఠశాలకు నిర్మించడానికి స్థలాన్ని పరిశీలించడంతో ఎక్కడ మా వ్యవసాయ పొలాన్ని కోల్పోతామోననే అభద్రత భావంతోనే నా భర్త మున్నూరు శేఖర్ తండ్రి అయ్యప్ప వ్యవసాయ పొలం వద్ద క్రిమిసంహారక మందు తాగి ఇంటికి రావడం జరిగిందని శేఖర్ భార్య నాగేంద్రమ్మ తెలిపారు. అదే సమయంలో వాంతులు చేసుకోవడంతో నేను గుర్తించి మహబూబ్ నగర్ జిల్లా ఆసు పత్రికి తరలించాం. అక్కడ చికిత్స పొందుతూ ఆసు పత్రిలో మృతి చెందినట్లు తెలిపారు.తన భర్త చావుపై ఎవరిపైన అనుమానాలు లేవని నాగేంద్రమ్మ తెలిపారు. మరణం పై తదుపరి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు నర్వ ఎస్ఐ కురుమయ్య తెలిపారు.

అంగన్‌వాడీ, ఆశావర్కర్లకు శిక్షణ



నవ తెలంగాణ - ఊట్కూర్

ఈ నెల 20న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ పై ఉపాధ్యాయులకు , అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో. ఊట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పులి మామిడి వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 20న వేయించుకోలేని విద్యార్థులకు ఈ నెల 27న ఆల్బెండ జోల్ మాత్రాల పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సాయి రామ్, డాక్టర్ భవానీ, నరేందర్ పులిమామిడి, ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు , మణిమాల , సురేష్, ఉపాధ్యాయులు , అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు .

చిన్నపొర్లలో వ్యక్తి దారుణహత్య, కేసు నమోదు



నవ తెలంగాణ - ఊట్కూర్

భూ తగాదాలతో ఒక వ్యక్తి దారుణంగా కొట్టి చంపిన ఘటన మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ఇలా.. ఉన్నాయి మండలంలోని చిన్నపొర్ల గ్రామానికి చెందిన సంజు (28) కుటుంబ సభ్యులకు దయాదాల మధ్య పొలం వివాదం జరిగింది. దీంతో సంజు దగ్గర పొలం విషయంలో గొడవ మొదలైంది.. ప్రత్యర్థులు సంజుకు కర్రలతో దాడీ చేశారు. దీంతో స్పృహతప్పి పడిపోయాడు కుటుంబ సభ్యులు వెంటనే నారాయణపేట ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ఆసు పత్రికి తరలించారు. సంజు చికిత్స పొం దుతూ మృతి చెందాడు. బాధిత కుటుంబాలు తమకు న్యాయం చేయా లని కోరారు. బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. సంజుకు భార్యతో పాటు ఇద్దరు పిల్ల లు ఉన్నారు. పోస్టు మార్టం నిమిత్తం మృతి దేహాన్ని స్వగ్రామానికి అంబులెన్స్‌లో తీసుకొని రాగా గ్రా మంలో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.



మాతృ మరణాలపై .. జిల్లా స్థాయి ఉప కమిటీ సమావేశం

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డీఎం అండ్ హెచ్ వో డాక్టర్ కే. సౌభాగ్యలక్ష్మి అధ్యక్షతన మాతృ మరణాలపై జిల్లా స్థాయి ఉప కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కే. సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ మాతృ మరణాలు సంభవించిన కేసులకు సంబంధించిన రికార్డులు మరియు రిపోర్టులను పరిశీలించాలని సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో చికిత్స వివరాల ఆరోగ్య సమస్యలపై సమీక్షించారు. భవిష్యత్తులో ప్రత్యేక శ్రద్ధ వహించి మాతృ మరణాలు సంభవించకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, పిఓ మోహన్, డాక్టర్ సౌజన్య, గైనకాలజిస్ట్, డాక్టర్ దీపిక అన స్టేటిస్ట్, డిహెచ్ పేట, డాక్టర్ సాయిరాం, పిఓ టీబి లెప్రసీ జి. గోవిందరాజులు, ఎంపిహెచ్ఈఓ, ఉట్కూర్ మద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల నిర్లక్ష్యంతో తల్లీ, బిడ్డ మృతి

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా తల్లితో పాటు కడుపులో బిడ్డ మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. శుక్రవారం ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంకు చెందిన సమీనా బేగం కు ఆరు సంవత్సరాల క్రితం మక్తల్‌లో కారు మెకానిక్‌గా పనులు చేసే అంజద్‌తో వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత రెండు ప్రసావాలు సిజేరియన్ తో జరిగాయి అందులో కుమారుడు కూతురు జన్మించారు. కొన్ని రోజుల తర్వాత అనారోగ్యంతో ఒకరు చనిపోయారు. మళ్లీ సమీనా బేగం గర్భం దాల్చడంతో నారా యణపేట జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం తిరిగి వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనం పై నుంచి కింద పడగా ముందస్తుగా ఆస్పత్రిలో వైద్యులను సంప్రదించారు. వైద్యులు కడుపులో బిడ్డ క్షేమంగానే ఉందని తెలిపినట్టు కుటుంబసభ్యులు వివరించారు. కడుపులో ఆయాసంగా ఉందని సమీనా బేగం తెలుపగా వైద్యులు తల్లి బిడ్డ బాగానే ఉన్నారని తెలిపారు. పురుడు పోస్తామని ఆస్పత్రి వైద్యులు తెలుపగా సరేనని కుటుంబీకులు ఒప్పుకోవడంతో ఆస్పత్రి వైద్యులు ట్రీట్మెంట్ చేసేందుకు మొత్తం డబ్బులు చెల్లించుకుని పరిస్థితి విషమించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి పంపడంతో అక్కడ వైద్యులు తల్లి బిడ్డ మృతి చెందిందని తెలిపారు. చనిపోయిన శవంతో కుటుంబీకులు శుక్రవారం ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ విషయంలో పేట ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు తమ తప్పేమీ లేదని సమీనా బేగం కుటుంబీకులకు తెలియజేయడంతో ఆస్పత్రి ముందర ఆందోళన ఏర్పడింది. డాక్టర్ల నిర్లక్ష్యంతో కడుపులో బిడ్డ తల్లి మృతిచిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను సముదాయించారు. ఈ విషయంపై డీఎంహెచ్ ఓను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని తెలిపారు.

జీహెచ్ఎంకు ఘన సన్మానం

ధరూరు : కేటీదొడ్డి మండలకేంద్రంలో శుక్రవారం జీహెచ్ఎం విజయ్ భాస్కర్ ను ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకో వాలంటే విద్యార్థి దశ నుంచి మార్పు రావాలని ,విద్యావంతులు కావాలన్నారు.ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో నందిన్నె మహాదేవ్‌రైస్ మిల్లు సురేష్, పకీరప్ప ,తాయప్ప , జయరామ్, రమేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



గురుకులాల జోలికి వస్తే ఊరుకునేదిలేదు..

- యువజన భజన నాయకులు



గట్టు : రాష్ట్రంలో గురుకూలాల జోలికి వస్తే ఊరుకునేది లేదని యువ నాయకులు బల్గెర బండారి సునంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం గట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో గురుకులాల సెక్రటరీగా ఉన్నా డాక్టర్. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కార్పొరేట్ విద్యకు సమానంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం పరిస్తే ఆ గురుకులాలనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసేందుకు ప్రయత్నం చేయడం సమాజసం కాదన్నారు. నిరుపేద విద్యార్థుల జీవి తాలను మెరుగుపరిచేందుకు కంకణ బద్దులై పని చేసి వేలాది మంది విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చి దిద్దిన ఘనత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌దేనని అన్నారు. అలాంటి గురుకుల పాఠశాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నా ప్రయత్నాలను విరమించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో యువ నాయకులు, ప్రవీణ్ కుమార్, శంకర్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక



గట్టు : గత సంవత్సరం డిశంబర్ 2023లో జరిగిన 8 వ తరగతి విద్యార్థులకు నేషనల్ మెరిట్ కం మీన్స్ స్కాలర్షిప్ ప్రతిభ పరీక్షలో జిల్లా పరిషత్ పాఠశాల ఆలూరు గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు రేవంత్, శిరీష, కేతావత్ సింధూర, కేతావత్ మౌనికలు ఎంపికయ్యారు. వారికీ నాలుగు సంవత్సరాల పాటు రూ.12000/- చొప్పున పారితోషికం అందనున్నట్లు ప్రధానోపాధ్యాయులు నాగరాజు తెలిపారు. విద్యార్థులు అట్టి డబ్బులను సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు భాస్కర్ , పా పన్న, సతీష్‌చంద్ర, రాజేష్‌కుమార్, యువరాజు, మధుసూదన్‌లు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

'ప్రజాపాలన' ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు



నవతెలంగాణ - అయిజ

అయిజ పురపాలక సంఘం కార్యాలయంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు ఏవైనా మార్పు,చేర్పులకు శుక్రవారం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ సీ.సత్యాబాబు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపల్ కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణ ప్రజలు ఎవరికైనా దరఖాస్తులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే ప్రత్యేక కౌంటర్‌ను సంప్రదిస్తే పరిష్కరించేందుకు వీలుంటుందని తెలిపారు.

గట్టు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రజాపాలన కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి ఐదుగంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఎంపీడీవో చెన్నయ్య తెలిపారు. ప్రజా పాలన కేంద్రంలో ప్రతి దరఖాస్తు స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ అధికారి డాక్టర్ ప్రియాంక, ఎంపీడీవో చెన్నయ్య , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలల పరిశీలన



గట్టు : మండలంలోని కస్తూర్బా పాఠశాలలను జిల్లా స్పెషల్ అధికారి డాక్టర్ ప్రియాంక , గట్టు ఎంపీపీ విజయకుమార్ , ఎంపీడీవో చెన్నయ్యలు శుక్రవారం పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఉన్న సీట్లపై కస్తూర్బా ప్రిన్సిపాల్ , ఎంపీపీ, ఎంపీడీవోలతో మాట్లాడారు. ఇక్కడ 360 సీట్ల గాను 400 మంది పిల్లలు ఇప్పటికే ఉన్నారని, మరో వంద మంది అప్లికేషన్ ఫారాలు వచ్చినట్లు జిల్లా స్పెషల్ అధికారికి వివరించారు. సీట్లు లేక పేద విద్యార్థులు వెనుతిరిగే పరిస్థితి ఏర్పడుతుందని, ఎందుకంటే ఎల్లం దొడ్డి ,సల్కాపురం, గంగిమామిడి , మల్లంపల్లి , చిన్నంపల్లి , అంతంపల్లె గ్రామాలలో అక్కడ కేవలం 5వ తరగతి వరకు మాత్రమే పాఠశాల ఉన్నాయని, దీంతో పై చదువులకు వెళ్లాలంటే ఇక్కడ మాచర్ల ,చాగదోన, గట్టు పాఠశాలలకు వెళ్లే పరిస్థితి నెలకొందని కస్తూర్బా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. గ్రామం నుంచి మూడు కిలోమీటర్ చొప్పున పాఠశాలలకు వెళ్లాల్సి వస్తుందని, రోజు పిల్లలు నడుచుకుంటూ పోవాలంటే ఇబ్బంది కరంగా ఉందని అక్కడ ఉన్న తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గట్టు మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సీట్ల కొరకు దరఖాస్తు పెట్టుకున్నా.. కొందరికి మాత్రమే సీట్లు వచ్చాయని, మరికొందరికి రాలేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు పంపలేక కస్తూర్బా పాఠశాలలో సీట్లు దొరకక మధ్యలోనే పాఠశాల బంద్ చేపించి పొలం బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్పెషల్ అధికారికి వివరించారు. అనంతరం పిల్లలు, వారి తల్లిదండ్రులతో సమా వేశం ఏర్పాటు చేసి ఇక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకొని ఇక్కడ సీట్లు వచ్చే విధంగా ఒకసారి కలెక్టర్‌కి దగ్గర కూర్చొని మాట్లాడే ఒక రిపోర్టు అందచేస్తానని తెలిపారు. అప్పటివరకు వేచి చూడాలని అన్నారు. అంతే కాకుండా ఇక్కడ కాకుండా వేరే ప్రాంతాలకు వస్తే కూడా మీ పిల్లలను పంపించాలని సూచించారు. మీరు పాఠశాలలకు పంపించకుంటే పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందని అన్నారు. అంతేకాకుండా గ్రామానికి దగ్గర ఉండే పాఠశాలలో చేర్పించాలన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుంటి గోపీలత, వివిధ గ్రామాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో చేర్పించండి : సూపర్‌వైజర్



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలోని 5వ అంగన్‌వాడీ సెంటర్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ వాసంతి మాట్లాడుతూ మూడేళ్ల పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని, పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించనున్నట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వాసంతి , జయలక్ష్మి , సుజాత , చంద్రకళ , ఆయాలు నర్సమ్మ , పుష్పలత , చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మండలానికి నలుగురు జీహెచ్ఎంలు

గట్టు : ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న గట్టు మండలానికి నలుగురు జీహెచ్ఎంలు ప్రమోషన్‌పై పాఠశాలకువచ్చారు. గట్టు జిల్లా పరిషత్ పాఠశాలకు వీ నల్లారెడ్డి , మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలకు కే వెంకటేశ్వర్లు , ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాలకు కే నాగరాజు , చాగదోన జిల్లా పరిషత్ పాఠశాల హరికృష్ణ రెడ్డిలు పాఠశాలలో చేరి బాధ్యతలు స్వీకరించారు.

ఎమ్మెల్సీ గెలుపు పట్ల హర్షం

నవతెలంగాణ - ధరూర్

మహబూబ్‌నగర్ స్థానం నుంచి గెలుపొందిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు డీఆర్ విజయ్ కుమార్ శుక్రవారం ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపునకు సహకరించిన ప్రజాప్రతినిధులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రఘువరన్‌రెడ్డి దవులన్న తదితరులు పాల్గొనడం జరిగింది.



పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాదు నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణిలో పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ డీ ఓ సీలో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బీ. ఎం. సంతోష్, తహసీల్దార్లతో కలిసి వీసీలో పాల్గొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖా స్తులను ఎలా పరిష్కరిస్తున్నారని కమిషనర్ అడగగా కలెక్టర్ స్పందిస్తూ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారం లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కలెక్టర్ బీ. ఎం. సంతోష్ మాట్లాడుతూ ఇప్పటికే సంబంధిత తహసీల్దార్‌ల లాగిన్ లో ఉన్న దరఖా స్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వారంలోగా పరిష్కరించేందుకు ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తారో తహసీల్దారులను అడిగి తెలుసుకున్నారు.. డాటా కరెక్షన్స్, మ్యుటేషన్, సక్సేషన్ లాంటి దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహసీల్దర్లను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది సహకారంతో వారంలోగా ఆయా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రజావాణికి వచ్చిన రెవెన్యూ ఫిర్యాదుల్లో 157 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వారం రోజులో ఆయా పెండింగ్ దరఖాస్తులను రోజు వారీగా ఎన్ని పరిష్కరించారో ప్రతిరోజు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మునిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, ఏవో వీరభద్రప్ప, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



చేగువేరా స్ఫూర్తితో .. సమస్యలపై ఉద్యమించాలి

- ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఏఐఎస్ఎఫ్ గద్వాల జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో చేగువేరా 96వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చేగువేరా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో కాస్ట్రో తో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్ర్య రావడం ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని, బొలివియా దేశ స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటంచేశారని కొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమె రికా సామ్రాజ్య వాదులు దొంగ దెబ్బతో 1967 అక్టోబర్ 9న చంపడం జరిగిందని, చనిపోయిన చేగువేరా మృతదేహం దగ్గరకు వెళ్లి చూడడానికి అమెరికా సైన్యానికి చెమటలు పడ్డాయని, చేగువేరా చనిపోయి కూడా అమెరికాను ఒకరోజు పాటు భయ పెట్టాడని, అంతటి పోరాట చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి చేగువేరా అని, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడు చేగువేరాని అన్నారు. ఆ ఉద్యమ కారుని పోరాట స్ఫూర్తితో విద్య వ్యతి రేక విధానాలపై, దేశంలో ఉన్న అసమా నతలపై, ఆకలి లేని, పేదరికం లేని, అత్యాచారాలు లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ నాయ కులు సహాయ కార్యదర్శి హనుమేష్, నరేష్, ఊరుకుంద తదితరులు పాల్గొన్నారు.

పనితీరు మార్చుకొని సేవలు అందించాలి

- సర్వసభ్య సమావేశంలో జెడ్పీచైర్‌పర్సన్



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నజ్మానిస బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ హాజరయ్యారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సరితమ్మ అధికారులతో అరాతీశారు. వివిధ శాఖల అధికారులకు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు.గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల నుంచి నిత్యం తమ దృష్టికి వస్తున్నారని సరిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సమావేశాలలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉందని అధికారులు స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని, దీంతో గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో 10 శాతం పెంచి విద్యుత్ అందజేస్తుందని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే ఏ శాఖ అధికారులనైన ఉపేక్షించే ప్రసక్తి లేదని, ప్రభుత్వానికి ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. వర్షాకాలం కొనసాగుతున్న సందర్భంలో గ్రామాలలో పారిశుద్ధంపై పంచాయతీ సెక్రెటరీలు గ్రామాలలో త్వరి తగతిన పూర్తి పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి, రోగాల పట్ల చైతన్య పర్చాలని ఆదేశించారు. ఏదిఎమైన ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న అధికార యంత్రాంగం పనితీరును మార్చుకొని విధులు నిర్వహించాలని జెడ్పీ చైర్ పర్సన్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ వేంకటేశ్వర రెడ్డి, ఎంపీపీ నజ్మానిస బేగం, ఎంపీడీఓ మంజుల, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని బహిష్కరించిన వైస్ ఎంపీపీ..

ధరూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాజమునిస బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంను మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి వాకౌట్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయని ప్రభుత్వ పాలనలో ఏమి ఉందని ప్రజల అభివృద్ధిపై మాట్లాడడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని వైస్ ఎంపీపీ విమర్శించారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే గ్యారెంటీలు గెలుపు కోసమే అన్నట్టుగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని, గ్రామీణ అభివృద్ధి పూర్తిగా దౌర్భాగ్యంగా మారిందని, పంచాయతీ కార్యదర్శులు సొంత పైసలు పెట్టుకొని పని చేసే పరిస్థితి ఉందని ఈ ప్రభుత్వంలో రావడం చాలా దురదృష్టకరం..సర్వసభ్య సమావేశం ప్రజల అవసరాలు అభివృద్ధిపై మాట్లాడే సమావేశం కానీ ఈ సమావేశంలో ప్రజల అవసరాలు అభివృద్ధి గురించి మాట్లాడడానికి ప్రభుత్వం ఏ పనులు చేయలేదని , ప్రజల అవసరాలు తీర్చలేని సమావేశం శుద్ధ దండగని బీఆర్ఎస్ తరఫున వాకౌట్ చేస్తున్నామని వైస్ ఎంపీపీ బీఆర్ఎస్ ఎంపీటీసీలతో కలిసి సమావేశం నుంచి బయటికి వెళ్లారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నవతెలంగాణ - అయిజ

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాదుల శుక్రవారం కోర్ట్ విధులను బహిష్కరించారు. సివిల్ వివాదంలో తలదూర్చడంతో పాటు ప్రశ్నించిన న్యాయవాది ఇ.సురేష్ గౌడ్ ను దుర్భాషలాడి, బెదిరింపులకు దిగిన అయిజ ఎస్ఐ విజయ భాస్కర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక న్యాయవాదులు ఆందోళన చెప్పట్టారు. అందులో భాగంగా జిల్లా న్యాయస్థాన సముదాయ ప్రధాన గేటు ముందు కొద్ది సేపు తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఎస్ఐ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి గద్వాల డీఎస్పీ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. అంతకన్నా ముందు కోర్ట్ విధులను బహిష్కరించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుష గారికి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి గంటా కవిత గారితో పాటు అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఉదయ్ నాయక్ గార్లకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ అయిజ పోలిస్ స్టేషన్ తో పాటు జిల్లాలో ఉన్న దాదాపు అన్ని పోలిస్ స్టేషన్లలో ఎస్ఐలు సివిల్ తగాదాల్లో తలదూర్చుతున్నారన్నారు. పోలీసులను సివిల్ తగాదాల్లో తలదూర్చవద్దని అత్యున్నత, ఉన్నత న్యాయస్థానాలతో పాటు ఉన్నతాధికారులు ఎన్ని మార్లు చెప్పిన కింది స్థాయిలో ఈ ఉత్తర్వులు అమలు కావడం లేదన్నారు. పైగా ప్రశ్నించిన పౌరులను భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాజమొహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి కొండాపురం షఫీవుల్లాతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

టీచర్, లెక్షరర్ పోస్టులకు .. దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల జిల్లా మైనారిటీస్ గురుకుల పాఠశాల , కళాశాలలో టీచర్స్, లెక్చరర్స్‌కు మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరతునట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎం.ప్రసాదరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల గురుకుల పాఠశాలలో పీజీటీ ఇంగ్లీష్, టీజీటీ సైన్స్ పోస్టులకు, అలంపూర్ మండలం ఉండవల్లిలో తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల టీజీటీ గణితం,కళాశాలలో జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోస్టులకు దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళ అభ్యర్థులు ఈ నెల 22 తేదీ లోగా దరఖాస్తులను జిల్లా మైనారిటీస్ సంక్షేమశాఖ గద్వాలలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్: 8099059007 సంప్రదించాలని కోరారు.

18న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు .. జిల్లా వర్కింగ్ జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహి ంచేందుకు షెడ్యూల్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూలు ఈ నెల 14న జారీ చేసినట్లు తెలిపారు. ఈ నెల 18న గద్వాల జిల్లా ప్రజా పరిషత్ సమా వేశపు హాల్ పాత ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ ఉద యం 9 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలతో కూడిన ఎన్నికల షెడ్యూల్ జెడ్పీ కార్యాలయం నోటీసు బోర్డులో అతికిం చినట్లు ఆయన పేర్కొన్నారు.

రక్తదానం .. ప్రాణదానం

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత



నవతెలంగాణ - ధరూర్

ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా.. గద్వాల బ్లడ్ బ్యాంక్ వారి అధ్వర్యంలో శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి సరిత హాజరై మాట్లాడుతూ రక్తదానం.. ప్రాణదానం అని, యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. పలువురు విద్యార్థులు,యువత రక్తదానం చేశారని, రక్తదానం చేయడంతో ఆరోగ్యంగా ఉంటామని.. మనం చేసే రక్తదానంతో ఇతరుల ప్రాణాలు నిలబడుతాయని తెలిపారు. విద్యార్థులు రక్తదానంపై అవగాహన పెంచుకొని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం దాదాపు 15,20 సార్ల రక్తదానం చేసిన బ్లడ్ డోనార్స్, యువతను ధరూర్ రవి,రామకృష్ణ, మునీర్, శ్రీనివాసులు మహరాజ్, అభినందిస్తూ శాలువాతో సన్మానించి,ప్రశంస పత్రాలను సరిత చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి, మధుసూదన్ బాబు,అమరావాయి కృష్ణారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాల వెంకట్ రెడ్డి, డీ.ఆర్.శ్రీధర్, కుర్వ శ్రీనివాసులు, కపత్రల వెంకట్రాములు, జమ్మిచేడు ఆనంద్, ఓబులోనిపల్లి పరుశ, ఈశ్వర్, వెంకటేష్ నాయుడు, లక్ష్మణ, పోస్ట్ వెంకట్రాములు, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, కర్రెప్ప, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ తేజ శ్రీ, ల్యాబ్ టెక్నిషన్ నరేష్, వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఓ రాకేష్, రాజు, భాజా పాష తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి : ఎంఈఓ

నవతెలంగాణ - ఉండవల్లి



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మానవపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల పున ప్రారంభం సమయానికి పాఠ్య పుస్తకాలు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు ఉన్న త చదువులు చదువుకోవడానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ - ఇటిక్యాల



మండలంలోని జింకలపల్లి స్టేజి దగ్గర జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న భారీ కంటైనర్ వాహనం అదుపు తప్పి.. డివైడర్‌ను దాటుకుంటూ.. భారీ కంటైనర్ వాహనం హైవేకు మరోవైపు రావడంతో త్రుటిలో ద్విచక్ర వాహనదారుడు తప్పించుకోవడం.. అటుగా వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది..